


# విజయభాను




విశాఖపట్నం, మంగళవారం 28-01-2020 | VIJAYABHANU DAILY ★ VISAKHAPATNAM | సంపుటి : 43 సంచిక : 121 పేజీలు : 8 వెల : 1 రూపాయి

## 2024 కల్లా దేశమంతా రైల్వే విద్యుద్దీకరణ

- డీజిల్ లోకోషెడ్‌ల మూసివేత
- రైల్వే శాఖ మంత్రి పీయూష్ గోయల్



హైదరాబాద్ : డీజిల్ లోకో షెడ్‌లను త్వరలో సంపూర్ణంగా మూసివేయనున్నామని, 2024 కల్లా దేశమంతా విద్యుద్దీకరణ పూర్తి అవుతుందని రైల్వే శాఖ మంత్రి పీయూష్ గోయల్ తెలిపారు. దీంతో దేశమంతా విద్యుత్‌తో నడిచే తొలి రైల్వే నెట్వర్క్ ప్రపంచంలో మనదే కానున్నట్లు మంత్రి చెప్పారు. పర్యావరణాన్ని దృష్టిలో పెట్టుకుని రైల్వే లైన్ల విద్యుద్దీకరణ వేగవంతం చేశామని అన్నారు. ఢిల్లీలో జరిగిన ఇండో-బ్రెజిల్ బిజినెస్ ఫోరమ్‌లో మంత్రి ఈ వ్యాఖ్యలు చేశారు. 2030 కల్లా నెట్ జీరో తరువాయి 2లో..

## శాసన మండలి అవసరమే లేదు



అమరావతి : పెద్దల సభ అంటే సూచనలు ఇవ్వాలి గాని, సంఘర్షణలకు వేదికగా ఉండకూడదని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే ఆర్కే రోజా అభిప్రాయపడ్డారు. ఆమె సోమవారం అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద మాట్లాడుతూ వ్యవస్థలను భ్రష్టు పట్టించడంలో చంద్రబాబు డ్రైవర్ అయితే యనమల రామకృష్ణుడు స్టీరింగ్ అని ఎద్దేవా చేశారు. పెద్దల సభను దివంగత నేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి పునరుద్ధరిస్తే... శాసనమండలిలో ఇవాళ చంద్రబాబు రాజకీయం చేస్తున్నారని రోజా తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. మూడు రాజధానుల బిల్లుపై వారి తీరు చూస్తుంటే... చంద్రబాబు తన రాజకీయ లబ్ధి కోసం ఎంతకైనా దిగజారుతారని అన్నారు. పెద్దల సభ అంటే అందరూ గౌరవించేలా ఉండాలే కానీ, శాసనమండలిని టీడీపీ నేతలు రాజకీయ వేదికగా వాడుకుంటున్నారని, మండలిలో ప్రజాతీర్పును అపహాస్యం చేశారని మండిపడ్డారు. రాయలసీమ, ఉత్తరాంధ్ర అభివృద్ధిని వ్యతిరేకిస్తున్న మండలి అవసరం లేదని ప్రతి ఒక్కరూ అభిప్రాయపడుతున్నారు. శాసనమండలిని రద్దు చేయమని తాము ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌ను గట్టిగా కోరుతామని ఎమ్మెల్యే రోజా స్పష్టం చేశారు. శాసనసభ ఆమోదించిన బిల్లును అగౌరపరిచారని, అమరావతిలో బినామీల భూముల కోసమే చంద్రబాబు పోరాటం చేస్తున్నారన్నారు. రియల్ ఎస్టేట్ వ్యాపారం కోసమే చంద్రబాబు ఆరాటం, పోరాటమని విమర్శించారు.

బాగా బలిసిన కోడి.. చికెన్ షాప్ కు వెళ్తే.. ఏమవుతుందో.. నారా లోకేష్ గ్రహించాలి. యనమల మహా మేధావిగా ఫీల్ అవుతున్నారు.. రెండుసార్లు ఓడిపోయారు. పెద్దల కోసం ఏర్పాటు చేసిన సభకు తన ఇంట్లో తరువాయి 2లో..




# శాసన మండలి రద్దు తీర్మానం.. ఆమోదం..

### బిల్లును ప్రవేశపెట్టిన సీఎం జగన్ .. భోగాపురం ఎయిర్‌పోర్ట్, మచిలీపట్నం పోర్టులపై చర్చ
### వికేంద్రీకరణ, సీఆర్డీఏ రద్దుకు బిల్లు తిరస్కరణ

- ఏపీలో మండలి రద్దు కావడం ఇది రెండోసారి
- శాసన మండలిని మే 31, 1985న రద్దు చేసిన నాటి సీఎం ఎన్టీఆర్
- మార్చి 30, 2007న తిరిగి మండలి పునరుద్ధరణ
- 2014లో రాష్ట్ర విభజన తర్వాత ఏపీకి విడిగా శాసన మండలి
- అసెంబ్లీ చేసిన తీర్మానాన్ని కేంద్రానికి పంపనున్న ప్రభుత్వం
- ఆర్టికల్ 169 ద్వారా ఏ రాష్ట్ర మండలినైనా రద్దు చేసే అధికారం
- పార్లమెంట్ తర్వాత రాష్ట్రపతి ఆమోదంతో రద్దు కానున్న మండలి
- ఇప్పటికే చాలాచోట్ల మండలిని పక్కనపెట్టిన రాష్ట్రాలు
- దేశవ్యాప్తంగా కేవలం 6 రాష్ట్రాల్లోనే శాసన మండలి
- తెలంగాణ, కర్ణాటక, మహారాష్ట్ర, బిహార్, యూపీలోనే పెద్దల సభ
- మండలిని పునరుద్ధరించాలంటూ 5 రాష్ట్రాల్లో వినతులు
- అసోం, మధ్యప్రదేశ్, పంజాబ్, తమిళనాడు, బెంగాల్‌లో మండలి కోసం వినతులు
- మండలి పునరుద్ధరించాలన్న ఐదు రాష్ట్రాల వినతుల పట్ల కేంద్రం విముఖత
- మండలి వల్ల ఆర్థికంగా రాష్ట్రంపై భారీగా భారమన్న భావనలో కేంద్రం



అమరావతి : ఆంధ్రప్రదేశ్ శాసన మండలిని రద్దు చేస్తూ రాష్ట్ర కేబినెట్ కీలక నిర్ణయం తీసుకుంది. ప్రభుత్వం తీసుకువచ్చిన పలు కీలక బిల్లులకు అడ్డు తగులుతున్న శాసన మండలి రద్దే సరైందని మంత్రివర్గం భావించింది. ఈ మేరకు మండలి రద్దుకు సంబంధించి శాసన సభలో సోమవారం ప్రవేశపెట్టే తీర్మానానికి కేబినెట్ ఆమోదం తెలిపింది. దీంతో పాటు కేబినెట్ భేటీలో భోగాపురం ఎయిర్‌పోర్ట్, మచిలీపట్నం పోర్టులపై మంత్రివర్గం చర్చించినట్టు తెలిసింది. మరికాసేపట్లో ఏపీ అసెంబ్లీ సమావేశం కానుంది. శాసన మండలి రద్దు తీర్మానాన్ని ప్రభుత్వం కేంద్రం ఆమోదానికి పంపనుంది.

ఆంధ్రప్రదేశ్ శాసనసభ సంచలన నిర్ణయానికి వేదికగా మారింది. రాష్ట్ర శాసన మండలిని రద్దు చేయాలన్న తీర్మానం శాసనసభ ముందుకొచ్చింది. సోమవారం శాసనసభ తరువాయి 2లో..

## ముగిసిన బిఏసీ సమావేశం

### వాయిదాపడిన అసెంబ్లీ



అమరావతి : ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ప్రత్యేక సమావేశాలు సోమవారం ప్రారంభమయ్యాయి. సభ ప్రారంభమైన వెంటనే ఏపీ కేబినెట్ ఆమోదించిన శాసనమండలి రద్దు తీర్మానాన్ని స్పీకర్ తమ్మినేని సీతారాంకు ప్రభుత్వం అందించింది. అయితే ఈ రద్దు తీర్మానంపై అసెంబ్లీలో చర్చ జరగాలంటే బీఏసీ సమావేశం కావాలని స్పీకర్ సూచిస్తూ అసెంబ్లీని వాయిదా వేశారు. బీఏసీ సమావేశం అనంతరం తిరిగి సభ ప్రారంభం కానుంది.

**ముగిసిన బీఏసీ సమావేశం..**

ఏపీ శాసనసభ స్పీకర్ తమ్మినేని సీతారం అధ్యక్షతన జరిగిన బీఏసీ సమావేశం ముగిసింది. ఈ ఒక్క రోజు (సోమవారం) మాత్రమే అసెంబ్లీ జరపాలని నిర్ణయం తీసుకుంది. అంతేకాకుండా అసెంబ్లీ సమావేశంలో మండలి తరువాయి 2లో..

## ఉత్తరాంధ్ర అభివృద్ధినీ అడ్డుకుంటున్నారు

### వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే గుడివాడ అమర్‌నాథ్



అమరావతి : శాసనమండలిలో టీడీపీ సభ్యులు తీసుకున్న నిర్ణయం ఉత్తరాంధ్ర ప్రజల మనసును గాయపరిచిందని వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే గుడివాడ అమర్‌నాథ్ అన్నారు. విశాఖను పరిపాలన రాజధాని చేస్తామంటే చంద్రబాబు అడ్డుకుంటున్నారని ఆరోపించారు. సోమవారం ఆయన శాసన మండలి రద్దు తీర్మానంలో అసెంబ్లీలో మాట్లాడుతూ.. స్వాతంత్ర్యం లభించిన 70 ఏళ్ల తర్వాత ఉత్తరాంధ్రకు ఒక గుర్తింపు వస్తున్న తరుణంలో టీడీపీ నేతలు దానిని చెడగొట్టే ప్రయత్నం చేశారని మండిపడ్డారు. శాసనమండలిలో టీడీపీ సభ్యుల నిర్ణయంతో ఉత్తరాంధ్ర అభివృద్ధిపై తరువాయి 2లో..

## బోడోలతో కేంద్రం ఒప్పందం

అసోం : ప్రత్యేక రాష్ట్రం కోసం పోరాడుతున్న తీవ్రవాద గ్రూపులైన నేషనల్ డెమోక్రటిక్ ఫ్రంట్ ఆఫ్ బోడోల్యాండ్, ఆల్ బోడో స్టూడెంట్స యూనియన్ తో కేంద్రం సోమవారం ఒప్పందం కుదుర్చుకుంది. బోడో తెగ వారికి ఆర్థిక, రాజకీయ హక్కులు కల్పించడం కోసం ఉద్దేశించిన ఈ ఒప్పందంపై బోడో ప్రతినిధులతో పాటు కేంద్ర హోంమంత్రి అమిత్‌షా, అసోం ముఖ్యమంత్రి శర్వానంద్ సోనవాలా తదితరులు దీనిపై సంతకం చేశారు. ఈ సందర్భంగా కేంద్ర హోంమంత్రి అమిత్‌షా మాట్లాడుతూ అనుకున్న సమయం ప్రకారమే బోడో ప్రతినిధులకు ఇచ్చిన హామీలు నెరవేరుస్తామని హామీ ఇచ్చారు.

సోమవారం అస్సాం ప్రభుత్వం, బోడో ప్రతినిధులు ముఖ్యమైన పత్రాలపై సంతకాలు చేశారు. అస్సాం రాష్ట్రానికి, బోడో తరువాయి 2లో..



## అధికారులు సమన్వయంతో పని చేస్తేనే మంచి ఫలితాలు : ఆర్డీఓ

మున్సిపల్ కమిషనర్ కృష్ణవేణిని, సిడిపిఓ జివి రమణని అభినందించిన ఆర్డిఓ.



నర్సీపట్నం : అధికారులు క్రింది స్థాయి సిబ్బందితో సమన్వయమయి పని చేస్తేనే మంచి ఫలితాలు సాధించవచ్చునని ఆర్డీవో కె లక్ష్మి శివజ్యోతి అన్నారు. సోమవారం ఆమె డివిజన్ పరిధిలోని ఉత్తమ అధికారులు జిల్లా కలెక్టర్ నుండి ప్రశంశాపత్రాలు పొందిన వారిని అభినందించారు. నర్సీపట్నం ప్రాజెక్టు సిడిపిఓ వెంకటరమణని ఆమె ప్రత్యేకంగా అభినందించారు. నర్సీపట్నం మున్సిపల్ కమిషనర్ కె క్రిష్ణవేణి కి ఆమె అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా సిడిపిఓ మాట్లాడుతూ సంవత్సర కాలంలో అప్లికేషన్ సాఫ్ట్వేర్ (కాష్ )లో ఎనిమిది రకాల సేవలను, వాటి రిపోర్టులను అనునిత్యం అంగన్వాడీ కార్యకర్తలు నమోదు చేయడంలో విశాఖ జిల్లాలోని నర్సీపట్నం ముందంజలో ఉందన్నారు .అంగన్వాడీ వర్కర్లకు సిబ్బందికి ధన్యవాదాలు తెలిపారు. మున్సిపల్ కమిషనర్ కృష్ణవేణి మాట్లాడుతూ స్వచ్ఛ సర్వేక్షణ్ లో సిబ్బంది సేవలు మరువలేనివి అన్నారు. ప్రజలు మరింత సహకరించాలన్నారు. సిబ్బందికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఉద్యోగులు తో పాటు ఐసీడీఎస్ సూపర్వైజర్లు చంద్రమ్మ, కె.రామలక్ష్మి, విజయ, సత్యవతి, భాస్కరకుమారి, టైపిస్ట్ డి. దేవి, యుడిసి ఉమామహేశ్వరరావు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.




### విజినిగిరి బాలభాను మూర్తికి జాతీయ బెస్ట్ సోషల్ వర్కర్

## యునివర్సిటీ అవార్డు ప్రదానం




సింహాచలం: సింహాచలం పరిధి విజినిగిరిపాలెం గ్రామానికి చెందిన విజినిగిరి. బాలభానుమూర్తి కి తను చేస్తున్న సమాజ సేవలను గుర్తించి కర్ణాటక రాష్ట్రానికి చెందిన గ్లోబల్ ట్రింప్తీ వర్చువల్ యునివర్శిటీ వారిచే జనవరి 26 రిపబ్లిక్ డే సందర్భంగా పరివర్తన న్యూస్ పేపర్ సమర్పణలో ఫెర్రన్ హిల్స్ రాయల్ పేలస్ ఊటీలో జాతీయ బెస్ట్ సోషల్ వర్కర్ అవార్డు ప్రదానం చేశారు.



*శ్రీకాకుళం జిల్లా, జలుమూరు మండలం కరవంజి పంచాయతీకి చెందిన కురమాన చిన్నారావుకు సీఎం సహాయనిధి నుంచి 1.5 లక్షల రూపాయలు చెక్కును అందజేసిన యువ నాయకులు డాక్టర్ ధర్మాన కృష్ణచైతన్య మరియు స్థానిక వైకాపా నాయకులు*



*విశాఖపట్నంలో పరిపాలన రాజధాని ఏర్పాటు చేయాలని స్థానిక జిల్లా కోర్ట్ గేట్ వద్ద నిరసన తెలియజేస్తున్న విశాఖ బార్ కౌన్సిల్ సభ్యులు, న్యాయవాదులు*

## డయల్ యువర్ కలెక్టర్ కార్యక్రమానికి ఐదు కాల్స్




విశాఖపట్నం : సోమవారం కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన డయల్ యువర్ కలెక్టర్ కార్యక్రమానికి 5 కాల్స్ వచ్చాయి. జాయింట్ కలెక్టర్ ఎల్ శివ శంకర్ ఫోను చేసిన వారికి సమాధానాలు ఇచ్చారు. అరకులోయ నుండి జీవన్ కుమార్ ఫోన్ చేస్తూ అరకులోయ గ్రామంలో డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేదని దీనిపై తగిన చర్యలు తీసుకోవాల్సిందిగా ఫిర్యాదు చేశారు. నర్సీపట్నం నుండి శివ నారాయణ రాజు ఫోన్ చేస్తూ నర్సీపట్నంలో ఆక్రమణలు, ఆర్టీసీ కాంప్లెక్స్ స్థలములో గల అమ్మవారి గుడి ఆదాయం, మున్సిపల్ కాంప్లెక్స్ ల పై వచ్చే ఆదాయం విషయంలో తనిఖీలు నిర్వహించి తగిన చర్యలు చేపట్టాల్సిందిగా కోరారు. రోలుగుంట మండలం కొవ్వూరు గ్రామం నుండి బంటు రాజు ఫోన్ చేస్తూ తాము మినీ గోకులం నిర్మించు కొన్నామని నేటి వరకూ దానికి సంబంధించిన నిధులు విడుదల కాలేదని వెంటనే తమకు న్యాయం చేయవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ పి ఎన్ వేణుగోపాల్ రెడ్డి, ఆర్ డి ఓ పెంచల కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

### స్పందన ఫిర్యాదుల పరిష్కారానికి ప్రధమ ప్రాధాన్యతనివ్వండి

*జివియంసి స్పందనకు 157 పిర్యాదులు*

*- జివిఎంసి కమిషనర్ డా. జి.సృజన*



విశాఖపట్నం : జివియంసి కమిషనర్ డా.జి.సృజన స్పందన కార్యక్రమంలో ఈ రోజు ఫిర్యాదుదారులనుండి ఫిర్యాదులను స్వీకరించారు. అవి సాధ్యమైనంత త్వరగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించియున్నారు. అదేవిధంగా ఫిర్యాదు పరిష్కారం అయిన తరువాత ఆ విషయాన్ని ఫిర్యాదు దారుకు తెలియజేయడంతోబాటు స్పందన రిజిష్టర్లో నమోదు చేయాలని వివరించారు. జివిఎంసి ప్రధాన కార్యాలయంలో మరియు జోనల్ కార్యాలయాల్లో సోమవారం నిర్వహించే స్పందన కార్యక్రమానికి మొత్తం 157 ఫిర్యాదులు అందాయి. పిర్యాదులలో ప్రధాన కార్యాలయానికి సంబంధించి 66, ఒకటవ జోన్కు సంబంధించి 18, మూడవ జోన్కు సంబంధించి ఒకటి, నాలుగవ జోన్కు సంబంధించి 3 , ఐదవ జోన్కు సంబంధించి 58, ఆరవ జోన్కు సంబంధించి 10, అనకాపల్లి జోన్కు సంబంధించి ఒకటి ఫిర్యాదులందాయి. వీటిలో టౌన్ప్లానింగ్ విభాగంకు సంబంధించి 30, ప్రజారోగ్యవిభాగానికి సంబంధించి 9, ఇంజనీరింగ్ విభాగానికి సంబంధించి 34, డిప్యూటి ఎడ్యూకేషన్ విభాగానికి సంబంధించి ఒకటి, యుసిడి విభాగానికి సంబంధించి 19, జె.డి మరియు ఎఫ్ఎ అండ్ ఎఓ (ఎఫ్ఎసి) కు సంబంధించి 5, అదనపు కమిషనర్-1 కు సంబంధించి 2, డిప్యూటి కమిషనర్ రెవిన్యూ విభాగంకు 21, ఇతరులకు సంబంధించి 36 పిర్యాదులు అందాయి.

## ఇల్లు లేని నిరుపేదలకు ఇండ్ల స్థలములు పంపిణీ





అనంతగిరి : మండల కేంద్రంలో ఈరోజు అనంతగిరి, తాహసీల్దారు వెంకట వరప్రసాద్ ఇల్లు లేని లబ్దిదారులు 17 మందికి ఇండ్ల పట్టాలు ఇచ్చి ఉన్నారు ఈ కార్యక్రమంలో అనంతగిరి వైసిపి మండల పార్టీ అధ్యక్షుడుశెట్టి ఆనంద్ మాట్లాడుతూ శాసన సభ్యులు చెట్టి ఫాల్గుణ నాయకత్వంలో మండలం అభివృద్ధి చెందుతుందని ఇండ్ల స్థలములు లేని వారికి జగన్ మోహన్ రెడ్డి పాదయాత్రలో వాగ్దానం చేసిన విధంగా ఇల్లు లేని నిరుపేదలకు ఇల్లు స్థలములు, ఇండ్లు, మంజూరు చేస్తున్నారని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో అనంతగిరి మండల పరిషత్ అభివృద్ధి అధికారి యు,కూర్మా రావు, ఏవో ఏవి వి కుమార్ గృహ నిర్మాణ శాఖ ఏఈ ప్రసాద్ వర్క్ ఇన్స్పెక్టర్ నాగేశ్వరరావు మాజీ మండల అధ్యక్షులు శోభ వీరభద్రరాజు తదితరులు పాల్గొన్నారు.

**మొదటి పేజీ తరువాయి**

## శాసన మండలి రద్దు ఆమోదం.. తీర్మానం

సమావేశం ప్రారంభమైన వెంటనే ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి మండలిని రద్దు చేసే తీర్మానాన్ని సభలో ప్రవేశపెట్టారు. ముఖ్యమంత్రి ప్రతిపాదించిన తీర్మానంపై సభ చర్చ చేపట్టింది.

మండలి రద్దు తీర్మానంపై డిప్యూటీ సీఎం, వైద్యారోగ్య శాఖ మంత్రి ఆళ్ల నాని చర్చను ఆరంభించారు. ఏపీ శాసన మండలి రద్దు తీర్మానానికి సంపూర్ణ మద్దతు ఇస్తున్నానని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాజధానిని తరలించడం లేదని, మరో రెండు రాజధానులు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. అమరావతిలో భూముల కొనుక్కున్న టీడీపీ నేతలే కావాలని రచ్చ చేస్తున్నారు. ప్రాంతీయ అసమానతలను నివారించేందుకే మూడు రాజధానులు అని ఆయన పేర్కొన్నారు. రాష్ట్రం విడిపోవడానికి ప్రధాన కారణం చంద్రబాబు నాయుడే అని స్పష్టం చేశారు. అంతకుముందు ముఖ్యమంత్రి అధ్యక్షతన జరిగిన రాష్ట్ర మంత్రివర్గం శాసన మండలిని రద్దు చేయాలన్న ప్రతిపాదనకు ఆమోదముద్ర వేసింది. మంత్రివర్గం నిర్ణయానికి ఆమోదముద్ర వేసిన అనంతరం శాసనసభ స్పీకర్ తమ్మినేని సీతారాం శాసనసభా వ్యవహారాల కమిటీ (బీఏసీ)ని సమావేశపరిచారు. ఈ సమావేశానికి ప్రతిపక్ష టీడీపీ నాయకులు హాజరుకాలేదు. బీఏసీ నిర్ణయం మేరకు శాసనసభ ప్రారంభం కాగానే మండలిని రద్దు చేయాలన్న తీర్మానాన్ని ముఖ్యమంత్రి వైఎస్ జగన్ సభలో ప్రవేశపెట్టారు. ప్రభుత్వం ప్రతిపాదించిన పలు బిల్లులతో పాటు వికేంద్రీకరణ, సీఆర్డీఏ రద్దు వంటి కీలకమైన బిల్లులను మండలి తిరస్కరించిన విషయం తెలిసిందే.

## 2024 కల్లా దేశమంతా రైల్వే విద్యుద్దీకరణ

ఎమిషన్ నెట్వర్క్గా రైల్వే వ్యవస్థను తీర్చిదిద్దనున్నట్లు తెలిపారు. మౌళికసదుపాయాల అభివృద్ధిపై బ్రెజిల్తో కలిసి పనిచేయనున్నట్లు మంత్రి చెప్పారు.

## శాసన మండలి అవసరమే లేదు

ఉన్న దద్దమ్మను, దద్దోజనాన్ని పంపించారు. చంద్రబాబు ఓటమిపాలైనా ఇంకా అహంకారం మాత్రం తగ్గలేదు. ప్రజా క్షేత్రంలో ఓడిపోయిన యనమల మహా మేధావిలా ఫీలవుతున్నారు. ఇండియా టుడే సర్వేల బెస్ట్ సీఎం సర్వేలో 4వ స్థానంలో జగన్ ఉన్నారు. ఆయన పనితీరును ప్రజలంతా మెచ్చుకుంటున్నారు. టీడీపీ మాత్రం తమ పార్టీ ఎమ్మెల్సీలతో బేరసారాలు చేస్తున్నారంటూ దుష్ప్రచారం చేస్తున్నారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి అలాంటి అవసరమే లేదు. తెలంగాణలో ఓటుకు కోట్లు కేసులో అడ్డంగా దొరికిపోయిన చంద్రబాబు హైదరాబాద్ నుంచి పారిపోయి వచ్చారు అని చురకలు అంటించారు.

## ముగిసిన బిఏసీ సమావేశం

రద్దుపై సుదీర్ఘంగా చర్చించి నిర్ణయం తీసుకుంది. మండలి రద్దుతో పాటు మరికొన్ని బిల్లులను కూడా ప్రవేశపెట్టేందుకు బీఏసీ సుముఖత వ్యక్తం చేసింది. ఇక ఈ సమావేశానికి సీఎం వైఎస్ జగన్మోహన్రెడ్డి, మంత్రులు బుగ్గన రాజేంద్రనాథ్, అనిల్కుమార్ యాదవ్, కన్నబాబు, ప్రభుత్వ చీఫ్ విప్ శ్రీకాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఆంధ్రప్రదేశ్ అభివ ృద్ధికి సంబంధించిన పలు కీలక బిల్లులను శాసనమండలి అడ్డుకుంటున్న నేపథ్యంలో మండలిని రద్దుపై చర్చించింది. ఇప్పటికే ఏపీ కేబినెట్ శాసనమండలి రద్దుకు ఆమోదం తెలిపింది. దీంతో ఈ బిల్లుపై అసెంబ్లీలో చర్చ జరిగింది. అభివ ృద్ధి- పరిపాలన వికేంద్రీకరణ, సీఆర్డీఏ వంటి కీలక బిల్లులను మండలిలో టీడీపీ అడ్డుకుంటూ సైంధవ పాత్ర పోషిస్తోందని అధికార పార్టీ ఆరోపిస్తోంది. అంతేకాకుండా ఈ రెండు బిల్లుల విషయంలో నిబంధనలను పాటించలేదని, ఇది తప్పేనని, అయినా సెలెక్ట్ కమిటీకి పంపిస్తామని శాసనమండలి ఛైర్మన్ షరీఫ్ పేర్కొన్న సంగతి తెలిసిందే.

## ఉత్తరాంధ్ర అభివృద్ధినీ అడ్డుకుంటున్నారు

చంద్రబాబుకు ఎంత చిత్తశుద్ధి ఉందో అర్థమవుతుందన్నారు. మండలి రద్దు అంశంపై శాసన సభలో ఎలా చర్చిస్తారని టీడీపీ నేతలు ప్రశ్నిస్తునారు. పెద్దల సభలో పెద్దలు లేరని, ఎన్టీఆర్కు వెన్నుపోటు పొడిచిన వ్యక్తులు, అవినీతి పరులు, ఆర్థిక నేరస్తులు, కొబ్బరి చిప్పలు అమ్ముకునేవారే టీడీపీ ఎమ్మెల్సీలుగా ఉన్నారని ఎద్దేవా చేశారు.

ప్రజల అభివృద్ధి కోసం సభలో చట్టాలు చేస్తుంటే.. రాజకీయం కోసం మండలిలో టీడీపీ అడ్డుకుంటుందని ఆరోపించారు. వికేంద్రీకరణ బిల్లును మాత్రమే కాకుండా.. గతంలో తీసుకువచ్చిన ఇంగ్లీష్ మీడియం బిల్లును కూడా టీడీపీ అడ్డుకునే ప్రయత్నం చేసిందని గుర్తు చేశారు. అల్లూరి సీతారామరాజు పుట్టినటువంటి విశాఖపై టీడీపీ సభ్యులు విష ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. వికేంద్రీకరణ బిల్లుతో ఉత్తరాంధ్రకు మేలు జరుగుతుందన్నారు. చంద్రబాబుకు రాష్ట్రం బాగోలు అవసరం లేదని, తన రియల్ ఎస్టేట్ వ్యాపారం బాగుంటే చాలని విమర్శించారు. పరిపాలన వికేంద్రీకరణ బిల్లును అడ్డుకొని చంద్రబాబు మూడు గ్రామాలకు హీరో కావొచ్చు కానీ 13 జిల్లాకు విలన్ అయ్యారన్నారు. శాసన మండలి రద్దు బిల్లుతో ఉత్తరాంధ్ర ప్రజలకు సీఎం జగన్ ధైర్యాన్ని ఇచ్చారని అమర్నాథ్ పేర్కొన్నారు.

## బోడోలతో కేంద్రం ఒప్పందం

ప్రతినిధులకు ఈ ఒప్పందంతో బంగారు భవిష్యత్తు ఉంటుంది. ఈ ఒప్పందం బోడోల రాజకీయ, ఆర్థిక డిమాండ్లను నెరవేర్చుతుంది. భాషా, సంస్కృతులను కూడా కాపాడుతుంది అని అమిత్షా స్పష్టం చేశారు. జనవరి 30 నాటికి దాదాపు 1,550 మంది తీవ్రవాదులు లొంగిపోయారని, వారికిచ్చిన హామీలను ముందుగా పేర్కొన్న కాలపరిమితిలోనే నెరవేరుస్తామని అమిత్షా హామీ ఇచ్చారు. ఈ అంగీకారం మొత్తం కూడా కేంద్ర హోంమంత్రి అమిత్షా సమక్షంలోనే జరిగింది.

## సత్యదేవుని నిత్య అన్నదాన పథకానికి రూ.3 లక్షలు విరాళం




అన్నవరం... తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవేంకట సత్యనారాయణ స్వామివారి దేవస్థానంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న నిత్య అన్నదాన పథకానికి వివిధ ప్రాంతాలకు చెందిన ముగ్గురు దాతలు రూ.3 లక్షలు విరాళములు సమర్పించారు.తూ.గో.జిల్లా జగ్గంపేట గ్రామానికి చెందిన నాళం.సూర్యనారాయణ శ్రీమతి సుజాత దంపతులు రూ.1,00,116/-,కపిలేశ్వరపురం గ్రామానికి చెందిన పంపన.సూర్యనారాయణ శ్రీమతి అనంతలక్ష్మి దంపతులు రూ.1,00,116/-, పశ్చిమ గోదావరి జిల్లా పెనుగొండ గ్రామానికి చెందిన కర్రి.సుబ్బారెడ్డి రూ.1,00,116/- చొప్పున దేవస్థానం ఈవో వి.త్రినాధరావు.ఏఈవో ప్రసాద్ లకు విడివిడిగా అందజేశారు.ఈ సందర్భంగా దాతలను ఈవో త్రినాధరావు అభినందించారు.

## సత్యదేవుని నిత్య అన్నదాన పథకానికి రూ.లక్ష విరాళం



అన్నవరం... తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవేంకట సత్యనారాయణ స్వామివారి దేవస్థానంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న నిత్య అన్నదాన పథకానికి తూ.గో.జిల్లా జగ్గంపేట గ్రామానికి చెందిన కరుటూరి.మనోజ్ కుమార్ రూ.1,00,000/- విరాళమును దేవస్థానం ఏఈవో ప్రసాద్ కు అందజేసి దీనిపై వచ్చు వడ్డీతో ప్రతీ సంవత్సరం ఆగష్టు 15వ తేదీన అన్నదానం జరిపించవలసినదిగా కోరారు.ఈ సందర్భంగా దాతలను ప్రసాద్ అభినందించారు.

# నూతన పరిశోధనలతోనే మానసిక సమస్యలు పరిష్కారం

- ముందస్తు పరీక్షల ద్వారా జబ్బులు నివారణ
- సైకాలజీ విభాగం ఆధ్వర్యంలో 3 రోజుల సదస్సు ప్రారంభం



ఆంధ్ర విశ్వకళాపరిషత్: నూతన పరిశోధనలు ద్వారానే మానసిక సమస్యలను పరిష్కరించవచ్చునని ఆంధ్రాయూనివర్సిటీ సైన్స్ కాలేజ్ ఇన్‌చార్జి ప్రిన్సిపల్ ఆచార్య శ్రీనివాసరావు అన్నారు. సోమవారం ఏయూ సైకాలజీ విభాగంలో పరిశోధన పద్ధతులపై మూడు రోజుల సదస్సు ప్రారంభమైంది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న ఆచార్య శ్రీనివాసరావు మాట్లాడుతూ సైకాలజిస్టులు చేస్తున్న నూతన పరిశోధనలు ప్రశంసనీయమన్నారు. వాటి ప్రభావం వల్ల సమాజంలో ఎన్నో మానసిక రుగ్మతులను నివారించడానికి అవకాశం కలుగుతుందన్నారు. ఇటువంటి సదస్సుల వల్ల అందరిలోనూ అవగాహన కలిగి మేదోశక్తిని పెంపొందించుకోవాడనికి అవకాశం కలుగుతుందన్నారు. సదస్సు కన్వీనర్ సైకాలజీ విభాగాధిపతి ఆచార్య డాక్టర్ ఎం.వి.ఆర్.రాజు మాట్లాడుతూ సైకాలజిస్టులు చేస్తున్న అనేక పరిశోధనలు ఎన్నో విభాగాల వారు సద్వినియోగం చేసుకుంటున్నారన్నారు. భారతదేశంలో రోజు రోజుకు మానసిక జబ్బులు అధికమవుతున్నాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. అయితే సమస్యలు వచ్చిన తరువాత వాటిని నివారించుకునే వెసులుబాటు ఉందన్నారు. ప్రస్తుతం భార్య, భర్తల మధ్య విభేదాలు, సూసైడ్‌లు, డిప్రెషన్, నిరుద్యోగ సమస్య, పిల్లల్లో మారుతున్న లక్షణాలు, గుండె జబ్బులు, హైపర్ టెన్షన్ వంటి ఎన్నో సమస్యలు మానసికంగానే వ్యాపిస్తున్నాయన్నారు. వీటిని అనేక పరిశోధనలతో పరిష్కరించుకోవచ్చునన్నారు. ప్రస్తుతం తాము నిర్వహిస్తున్న ఈ మూడు రోజుల సదస్సులో మానసిక, శారీరక జబ్బులకు గల కారణాలను విశ్లేషిస్తున్నామన్నారు. ఇందు కోసం క్షేత్ర స్థాయి నుంచి పరిశోధనలు చేస్తున్నామన్నారు. ప్రస్తుతం సైకాలజీ విభాగంలో సైకో మెట్రిక్ పరీక్షలు నిర్వహించే అత్యాధునిక యంత్రాలు అందు బాటులో ఉన్నాయని వీటి ద్వారా మానసిక జబ్బులు ఎందుకు సోకుతున్నాయన్నది అన్వేశించ వచ్చునన్నారు. ముందుగానే జబ్బులను కనిపెట్టి వాటిని నివారించేందుకు కృషి చేయవచ్చునన్నారు. త్వరలోనే సైకోమెట్రిక్ పరీక్షలను నగర ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామన్నారు. ఈ సదస్సుకు జాతీయ జర్నలిస్టుల సంఘం కార్య దర్శి, ఏయూ సైకాలజీ విభాగం సీనియర్ విద్యార్థి గంట్ల శ్రీనుబాబు సమన్వయకర్తగా వ్యవహరించారు. దక్షిణాఫ్రికాకు చెందిన డాక్టర్ ఏలమ్ సదస్సులో పలు అంశాలను తెలియజేశారు. ఎయిర్‌ఫోర్స్, డాక్టర్స్, సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు, హెచ్‌ఆర్‌డి విభాగం మెయిన్ డీన్స్‌తో పాటు అనేక మంది నిష్ణాతులు హాజరయ్యావరు. మరో రెండు రోజుల పాటు ఈ సదస్సు సైకాలజీ విభాగంలో నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

# కలిగొట్ల స్నిగ్ధ శ్రీదేవి ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం



భీమునిపట్నం : స్థానిక చిన్నబజార్ లో ఉన్న కలిగొట్ల స్నిగ్ధశ్రీదేవి ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో విశాఖపట్నం ఎ.ఎస్. రాజా బ్లడ్ బ్యాంక్ వారి సహకారంతో 4వ మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక సి.ఐ జి. శ్రీనివాస్, ఎస్.ఐ రాంబాబు లు హాజరై ఈ కార్యక్రమమును ప్రారంభం చేసారు. ఈ సందర్భంగా సి.ఐ మాట్లాడుతూ సమాజంలో ప్రతి ఒక్కరూ శ్రీరామ్ ఆదర్శంగా తీసుకుని ప్రజలకు సేవ చేయాలని అన్నారు. కలిగొట్ల స్నిగ్ధశ్రీదేవి ఫౌండేషన్ ఛైర్మన్ శ్రీరామ చంద్రమూర్తి మాట్లాడుతూ మా ఫౌండేషన్ ద్వారా అనేకమంది క్షతగాత్రులకు, రోగులకు ఉచితంగా రక్తదానం చేసామని , అందుకు మాకు చాలా ఆనందంగా వుందని,పేదలకు సేవ చేయడం లో కలిగే తృప్తి ఇంకా ఎందులోను రాదని అన్నారు. ఈ రక్తదాన శిబిరంలో సుమారుగా 100 మంది పాల్గొని రక్తాన్ని దానం చేయడం జరిగిందని, వారందరికీ కృతజ్ఞతలు తెలుపుతూ సంతోషం వ్యక్తంచేసారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు కె.వి. భానోజీరావు, కె. శ్రీనివాస్, కె.ఎస్.ఎన్. మూర్తి, కె.వెంకటరావు, చంద్రశేఖర్, ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా విజ్ఞాన్ విద్యాలయం 22వ వార్షికోత్సవం




భీమునిపట్నం :భీమిలి మండలం లోని,తిమ్మాపురం లో ఉన్న విజ్ఞాన్ విద్యాలయం 22 వ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. అంకురన్ అనే పేరుతో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా యువ శాస్త్రవేత్త, డాక్టర్ కె.పవన్ హాజరయ్యారు. ముందుగా ఆయన ఈ కార్యక్రమానికి జ్యోతి ప్రజ్వలన చేసారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కృషి పట్టుదల తో నిరంతరం పోరాడితే విజయం మన చెంతకు చేరుతుంద అని అన్నారు విద్యార్థి దశ నుంచే ప్రతి ఒక్కరూ ఒక ఆశయం ను ఏర్పాటు చేసుకొని దానికి అనుగుణంగా ప్రయత్నించాలని సూచించారు ఏదో సాధించాలని ఆశయంతో నేడు శాస్త్రవేత్త గా మీ ముందు ఉన్నానని సమయాన్ని అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటే ప్రతి ఒక్కరూ ఉన్నత స్థానం లో ఉంటారని పేర్కొన్నారు. గౌరవ అధ్యక్షత వహించిన విజ్ఞాన్ విద్యాసంస్థల వైస్ చైర్ పర్సన్ రాణి రుద్రమదేవి మాట్లాడుతూ దేశ భవిష్యత్తు ఒక తరగతి గదిలో జరుగుతుందని నేటి విద్యార్థులు చక్కటి అవకాశాలతో తల్లిదండ్రులకు దేశానికి మంచి పేరు తీసుకురావాలని ఆమె అన్నారు. విద్యార్థినీ, విద్యార్థులు చక్కగా చదువుకొని మంచి పౌరులుగా ఎదగడానికి,వారి బంగారు భవిష్యత్ తీర్చిదిద్దడానికి పాఠశాల విద్యయే పునాది అవుతుందనీ అన్నారు. పాఠశాల యాజమాన్యం ఈసారి వినూత్న కార్యక్రమానికి నాంది పలికింది. సేవ్ ఎర్త్ లో భాగంగా నే ఈ అంకురన్ ప్లాస్టిక్ రహిత,పర్యావరణ ప్రభోహితమే ఈ అంకురన్ లక్ష్యమని . ఇందులో భాగంగానే విద్యార్థినీ, విద్యార్థుల తల్లిదండ్రులకు 1000 మొక్కలను పంపిణి చేశారు . విజ్ఞాన్ సంస్థల ఇ.డి శ్రీకాంత్ ఆధ్వర్యంలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాలు, దేశభక్తిని, భారతీయ సాంస్కృతికను చాటిచెప్పిన విధంగా ఉన్నాయి. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ప్రసాద్ చంద్ర, పద్మావతి, విద్యార్థినీ, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# జనవరి 30న వేలాది మందితో సత్యాగ్రహం



విశాఖ సిటీ గాంధీ వర్థంతిని పురష్కరించుకొని సిఎఎ, ఎన్‌ఆర్‌సిలను రద్దు చేయాలని కోరుతూ జనవరి 30న విశాఖ నగరంలో జివిఎంసి వద్దగల గాంధీ విగ్రహం వద్ద వేలాది మందితో సత్యాగ్రహం నిర్వహించాలని లౌకిక రాజ్యాంగ పరిరక్షణ వేదిక సమన్వయకర్త బి. గంగారావు నిర్ణయించారు. ఆ రోజు భారీగా ప్రజలు పాల్గొనాలని విజ్ఞప్తి చేస్తున్నామని తెలిపారు. సోమవారం జగదాంబ వద్ద గల సిఐటియు జిల్లా కార్యాలయంలో లౌకిక రాజ్యాంగ పరిరక్షణ వేదిక సమావేశం మున్నీర్ అధ్యక్షతన జరిగింది. బిజెపి తీసుకొచ్చిన సిఎఎ, ఎన్‌ఆర్సి, ఎన్‌పిఆర్‌లు దేశానికి తీవ్ర నష్టమని, మత ప్రాతిపదికన పౌరసత్వం ఇచ్చే చర్యలు రాజ్యాంగ విరుద్ధమని తక్షణం ఈ చర్యలు ఉపసంహరించుకోవాలని మోడీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ఇవి కేవలం ముస్లింలకే కాక హిందువులును కూడా తీవ్రంగా ఇబ్బందులకు గురి చేస్తుందని భావించింది. భవిష్యత్‌లో ఉద్యమాన్ని ఉదృతం చేస్తామని మోడీ ప్రభుత్వాన్ని హెచ్చరించింది. భీమ్ ఆర్మీ నేత చంద్రశేఖర్ ఆజాద్‌ను, ఒయు ప్రొపెసర్ ఎ. కాశీమ్‌ను అరెస్టులు చేయడాన్ని సమావేశం తీవ్రంగా ఖండించింది. తక్షణం విడుదల చేయాలని ప్రభుత్వాన్ని సమావేశం డిమాండ్ చేసింది.

# ఓక్రిడ్జ్ అంతర్జాతీయ పాఠశాలలో క్రీడా దినోత్సవం



భీమునిపట్నం : ఓక్రిడ్జ్ అంతర్జాతీయ పాఠశాలలో క్రీడా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. స్కూల్ చాంపియన్ కిక్ జ్యోతి ని వెలిగించి ఈ క్రీడా దినోత్సవం వేడుకలను ప్రారంభించారు. ఈ కార్యక్రమం రెండు దశల్లో జరగగా మొదటి భాగం చీర్లీడర్స్ కార్యక్రమం, రెండవ విభాగంలో సీనియర్లు శారీరక వినోదం యొక్క స్ఫూర్తిని మేల్కొలిపిన ప్రదర్శనలు ప్రదర్శించారు. ఈసందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ బిజూబేబి మాట్లాడుతూ క్రీడలు విద్యార్థినీ విద్యార్థులకు చాలా అవసరమనీ అన్నారు. గొడుగు డ్యాన్స్,గాజ్లింగ్ పాప్స్, మీస్కా మూస్కా మిక్కీస్, పిగ్గీ బ్యాక్,బ్యాలెన్సింగ్ ది వార్డ్,ట్రై కలర్ డ్రిల్, పేట్రి యాటిక్ సాంగ్ డ్రిల్ తదితరవి చూపరులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. 100 మీటర్లు 400మీటర్ల పరుగు పందెంలో విద్యార్థులు పాల్గొన్నారు. అనంతరం అవార్డులను విద్యార్థులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో సంస్థ డైరెక్టర్ నళిని శ్రీవత్సవ్ తదితరులు పాల్గొన్నారు.

# అమరావతిలోనే రాజధాని ఉండాలి

## బిజెపి నాయకుడు జనార్దనరావు

భీమునిపట్నం :అమరావతిలో నే రాజధాని ఉండాలని భీమిలి బిజెపి నాయకులు ఎన్. జనార్ధనరావు అన్నారు. స్తానిక ఎస్.ఒ.ఎస్ సమీపంలో ఉన్న వైజాగ్ ఫార్మ్ లో భీమిలి అర్బన్ బిజెపి అధ్యక్షులు సత్తరవు వాయునందనరావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమరావతిలో నే రాజధాని కొనసాగాలని ,ఇప్పుడు వచ్చిన కొత్త ప్రభుత్వం విశాఖలో రాజధాని ప్రకటించడం పట్ల ప్రజలే కాకుండా బిజెపి పార్టీ కూడా ఆమోదయోగ్యంగా లేదని, కొత్త ప్రభుత్వం వచ్చిందనీ ప్రజలు వారికి ఏదో మంచి చేస్తారని ఆశతో ఎదురు చూస్తుంటే వైకాపా ప్రభుత్వం చేస్తున్న పనులు వినాశకరంగా ఉన్నాయని అన్నారు. విశాఖ ను రాజధాని గా మార్చాలనీ చూస్తే ప్రజలు ,ఓటర్లు వెర్రివాళ్ళుకారని తెలిపారు. గత ప్రభుత్వం తప్పులు చేస్తే వాటిని వెతికిచెప్పాలే కాని ఈవిధంగా చేయడం మంచిది కాదని అన్నారు. భీమిలి అర్బన్ బిజెపి అధ్యక్షులు వాయునందనరావు మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం అమరావతిలో నే రాజధాని ఉండాలని బిజెపి పార్టీ తీసుకున్న నిర్ణయమని తెలి యజేసారు . ఈ సమావేశంలో భీమిలి బిజెపి జనరల్ సెక్రటరీ ఎం. సునీల్, తదితరులు పాల్గొన్నారు.

### ఉత్తమ అవార్డులు పొందిన సిడిపిఒ, కమిషనర్‌లకు అభినందనలు

నర్సీపట్నం: 71వ గణతంత్ర దినోత్సవ వేడుకలలో నర్సీపట్నం డివిజన్ తరపున జిల్లా కలెక్టర్ వారి నుండి అవార్డులను పొందిన నర్సీపట్నం మున్సిపల్ కమిషనర్ టి.కృష్ణవేణి, ఐసిడిఎస్ సిడిపిఒ జివి.రమణిని సోమవారం నర్సీపట్నం ఆర్డీవో కె.లక్ష్మిశివజ్యోతి తన కార్యాలయంలో ప్రత్యేకంగా అభినందించారు.

# స్పందనలో సమస్యల పరిష్కారం-ఆర్డీవో లక్ష్మీశివజ్యోతి



నర్సీపట్నం: స్పందన లో వచ్చిన దరఖాస్తులను పరిశీలించి నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని నర్సీపట్నం ఆర్డీవో కె.లక్ష్మిశివజ్యోతి శివజ్యోతి సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక స్పందన లో భాగంగా 28 అర్జీలు వచ్చాయి. ప్రజల సమస్యలను సవివరంగా ఆలకించి వాటిని పరిష్కరించడానికి అవసరం మేరకు తానే స్వయంగా ఆయా ప్రాంతాలలో పర్యటించి తగు చర్యలు తీసుకుంటామని ఆర్డీవో తెలిపారు. గొలుగొండ మండలం అమ్మపేట గ్రామస్తులు ఎస్సీ కాలనీలో తామంతా శ్రమదానం చేసి రాళ్లు, తుప్పలను తొలగించి భూమిని చదును చేసుకొని ఆ ప్రాంతంలో నివసిస్తున్నామని, ఇటీవల రెవెన్యూ శాఖ అధికారులు ఇళ్ల స్థలాల సేకరణకు ఆ భూమిని సేకరిస్తున్నామని తెలిపారనిచ, న్యాయం చేయాలని కోరారు. నాతవరం మండలం వెదురు పల్లి గ్రామానికి చెందిన పైలా సత్యనారాయణ, జన్ను నూకరాజు ఖాళీ స్థలంలో 40 సంవత్సరాల నుండి ఇల్లు కట్టుకుని నిర్వహిస్తున్నామని రెవెన్యూ అధికారులు ఇళ్ల స్థలాల నిమిత్తం ఖాళీ చేయమంటున్నారు కాబట్టి తమ కుటుంబాల వారికి కూడా ఇళ్ల స్థలాలను ఇప్పించాలని కోరారు. పాయకరావుపేటకు చెందిన సూరపురెడ్డి నాగేశ్వరరావు సర్వే నెంబర్ 175, 176, 177, 178లలో పంచాయతీ రోడ్డు ఆక్రమణకు గురైందని ఆయా ప్రాంతాలలో అక్రమ కట్టడాలను నిర్మిస్తున్నారని తగు చర్యలు తీసుకోవాలని కోరారు. కోటవురట్ల మండలం కే బి అగ్రహారం చిటికెల సత్యవతి తాను పది సంవత్సరాల నుండి టైలరింగ్ వృత్తి చేస్తూ బతుకుతున్నానని, తాను ఒంటరి మహిళనని రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తున్న పదివేల రూపాయల సాయాన్ని అందించి న్యాయం చేయాలని కోరారు. రోలుగుంట మండలం జగ్గంపేట చెంది న చీపురుపల్లి రాంబాబు సర్వేనెంబర్ 123-19లో 0.35 సెంట్ల భూమి ఉన్నదని రైతు భరోసా పథకంలో భాగంగా తనకు రావలసిన సొమ్ము వేరే వ్యక్తి ఖాతాలోకి జమ అందని, తగిన న్యాయం చేయాలని కోరారు. ఈ స్పందన కార్యక్రమంలో కార్యక్రమంలో పంచాయితీ, ఐసిడిఎస్, గృహ నిర్మాణశాఖల అధికారులు పాల్గొన్నారు.

### దేవస్థానం ఉద్యోగులకు యూనిఫారమ్ దుస్తులు పంపిణీ

అన్నవరం..... తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవేంకట సత్యనారాయణ స్వామివారి దేవస్థానంలో పని చేస్తున్న ఉద్యోగస్థులు అందరికీ యూనిఫారమ్ దుస్తులను సోమవారం దేవస్థానం ఈవో వి.త్రినాధరావు పంపిణీ చేసారు.ఈ కార్యక్రమంలో దేవస్థానం పిఆర్వో కొండలరావు,సూనరింటెండెంట్ దామెర.కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

### జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు వాటర్ క్యాన్ లు బహుకరణ

అన్నవరం..... తూ.గ.జిల్లా అన్నవరం స్దానిక జిల్లా పరిషత్ పాఠశాలకు పెంకే.శ్రీనివాసరావు సోదరులు తాము స్దాపించిన ఎస్ఎస్ఎస్ వాటర్ ప్లాంటు ద్వారా వాటర్ క్యాన్ ల ద్వారా మినరల్ వాటర్ ను ఉచితంగా సప్లయి చేయుటకు అంగీకరించి సోమవారం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఏవియస్.రెడ్డి సమక్షంలో నాలుగు మినరల్ వాటర్ క్యాన్ లను పంపిణీ చేసారు.

# 5వ వార్డు టీడీపీ సీనియర్ నేత మృతి



మధురవాడ : మహా విశాఖ 5 వ వార్డ్ కు చెందిన టీడీపీ సీనియర్ నేత నగర బీసి సెల్ అధ్యక్షులు పోతిన వెంటారావుగారు సోమవారం ఉదయం గుండెపోటు తో మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలియజేసారు, పి.ఎం.పాలెం ఊరు నాయుడుగా, మధురవాడ టీడీపీ సీనియర్ నాయకులుగా ఇటు పార్టీకి అటు ప్రజలకు ఎన్నో సేవలందించిన సేవ మూర్తి అని కొనియాడారు, ఈ ప్రాంతానికి పోతిన వెంటారావు మృతి తీరని లోటని పలువురు నేతలు అబిప్రయపడ్డారు, పార్థివ దేహాన్ని అభిమానుల సందర్శనం కోరకు పీ.ఎం.పాలెం, కార్ షెడ్ జంక్షన్ వారి స్వగృహమందు సాయింత్రం వరకు ఉంచారు.

జిల్లాకు చెందిన నేతలు హాజరై వెంకటరావు భౌతిక కాయం వద్ద అంజలి ఘటించారు.

# జూనియర్ రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం



గొలుగొండ: గొలుగొండ మండలం చీడిగుమ్మల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జూనియర్ రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో సోమవారం రక్తదాన శిబిరం నిర్వహించారు. ఇందులో 31 యూనిట్ల రక్తాన్ని దాతల ద్వారా సేకరించి ఎన్టీఆర్ ప్రాంతీయ వైద్యలయానికి అందజేయడం జరిగింది. పాఠశాల యాజమాన్య కమిటీ కోఆప్షన్ సభ్యులు ఎస్.గిరిబాబు ఈ శిబిరాన్ని ప్రారంభించారు. పోలవరం, యర్రవరం, యరకంపేట, చీడిగుమ్మల, కొత్తూరు, నర్సీపట్నం శ్రీవిద్యా డిగ్రీ కళాశాల నుంచి అధిక సంఖ్యలో దాతలు రక్తదానం చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగేంద్ర మాట్లాడుతూ రక్తదానం చేయడం మరొక ముగ్గురిని ప్రాణాప్రాయ స్థితి నుండి కాపాడవచ్చునని వివరించారు. అదే విధంగా తమ పాఠశాల రెడ్ క్రాస్ విద్యార్థుల ప్రేరణతో 31 యూనిట్ల రక్తాన్ని సేకరించగలిగామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజెఎస్.రాజశేషు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# అమృతపురంలో గ్రామ సచివాలయాన్ని ప్రారంభించిన - ఎమ్మెల్యే అదీప్ రాజ్



సబ్బవరం : మండలంలోని అమృతపురం గ్రామంలో గ్రామ సచివాలయాన్ని ఆదివారం రిపబ్లిక్ డే సందర్భంగా పెందుర్తి నియోజకవర్గ శాసనసభ్యులు అదీప్ రాజు ముఖ్య అతిథిగా పాల్గొని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేయ తలపెట్టిన గ్రామ సచివాలయం వ్యవస్థ ద్వారా ప్రజలకు విస్తృతమైన సేవలు అందించడంలో గ్రామాలు మరింత అభివృద్ధి చెందుతాయి అని అన్నారు . రాష్ట్రంలో వైయస్సార్ కాంగ్రెసు ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రారంభించిన నవరత్నాల పథకాలు నవశకం ఆవిర్భవించారు , ఫలితంగా విద్యావంతులైన నిరుద్యోగులకి 4.5 లక్షల ఉద్యోగాలు కల్పించడం జరిగిందని అన్నారు. అందులో భాగమేనా గ్రామ సచివాలయ ద్వారా ప్రభుత్వ పథకాలకు అర్హులైన నిరుపేదలకు ఇంటివద్ద కే సేవలు అందుతాయి అన్నారు, అలాగే ఉగాది నాటికి మండలంలోని 1650 మందికి ఇళ్ల స్థలాలు మంజూరు చేస్తున్నామన్నారు .సబ్బవరం మండలంలో మొత్తం 20 గ్రామ సచివాలయం ఏర్పాటు చేయగా 17 చోట్ల పంచాయతీ భవనాలు పైన ఒకటి 25 లక్షలు చొప్పున మూడు చోట్ల కొత్త భవనాలుకు 35 లక్షల చొప్పున నిధులు మంజూరు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో విశాఖ బీసీ సెల్ అధ్యక్షులు కోటాన రాము వనం అచ్చెన్నాయుడు, తుంపాల అప్పారావు, సబ్బవరపు నారాయణమూర్తి, గొర్లి ఉమామహేశ్వరరావు, మోపాడ అప్పారావు, సబ్బవరపు ముత్యాలనాయుడు, సింగంపల్లి శ్రీనివాసరావు ,గొర్లి అచ్చం నాయుడు, సాలాపు వెంకటేశ్వరరావు ,మల్ల కోటేశ్వరరావు ,కర్రి బాబు ,పల్లా కృష్ణ, బొడ్డేటి మహాలక్ష్మి నాయుడు, సబ్బవరపు నాగభూషణ్ శరగడం రాము, శరగడం అప్పలనాయుడు, బోకం అప్పలనాయుడు, టీ .శేఖర్ ,పి వెంకట్ రావు తదితరులు పాల్గొన్నారు.

### భీష్మ ఏకాదశి గోడ పత్రికను ఆవిష్కరించిన ఈవో త్రినాధరావు



అన్నవరం... తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవేంకట సత్యనారాయణ స్వామివారి దేవస్థానం సన్నిధిలో మాఘమాసము సందర్భంగా వచ్చే నెల 5వ తేదీన భీష్మ ఏకాదశి పర్వదినాన్ని మరియు 9వ తేదీ మాఘ పౌర్ణమిని పురష్కరించుకొని గోడ పత్రికను దేవస్థానం ఈవో వి.త్రినాధరావు,ఏఈవో ప్రసాద్ ఆవిష్కరణ చేసారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం పిఆర్వో కొండలరావు, సూపరింటెండెంట్లు బలువు.సత్య శ్రీనివాస్,అనకాపల్లి. ప్రసాద్, కంచి.మూర్తి తదితరులు పాల్గొన్నారు.

# విజయభాను

## సంపాదకీయం

## చట్టం చిక్కుల్లో విద్యార్థులు

గంపెడు ఆశలతో అమెరికాకు వెళ్ళిన వందలాది మంది మన దేశ విద్యార్థులు చట్టం చిక్కుల్లో చిక్కుకొని విలవిలలాడటం విషాదకరం. చట్టాన్ని అతిక్రమించారనే ఆరోపణలు ఎదుర్కొంటున్న విద్యార్థుల్లో తెలంగాణ వారు కూడా భారీ సంఖ్యలో ఉన్నారు. చదువుకోవడానికి మాత్రమే అనుమతి పొందిన విద్యార్థులు, చదువు ముగిసిన తర్వాత స్వదేశం వెళ్ళకుండా, బోగస్ విద్యాసంస్థల్లో చేరి చట్టవిరుద్ధంగా కొనసాగుతున్నారనేది అమెరికా అధికారుల ఆరోపణ. ఈవిధంగా అక్రమంగా ఉంటున్నవారిని వల పన్ని పట్టుకోవడానికి అక్కడి అధికారులే ఒక బోగస్ విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటుచేసి, అందులో చేరినవారిని, చేర్పించినవారిని అరెస్టు చేస్తున్నారు. భారతీయ విద్యార్థుల ఫీజుల రూపంలో అమెరికాకు ఏటా ఆరు వందల కోట్ల డాలర్ల మేర ఆదాయం లభిస్తున్నది. అమెరికాకు భారత దేశంతో సౌహార్ద్ర సంబంధాలున్నాయి. భారతీయులు అమెరికా ఆర్థి క వ్యవస్థ బలోపేతానికి ఎంతో సేవలు అందించారు. ఇప్పుడు ఆరోపణలు ఎదుర్కొంటున్న విద్యార్థులు కూడా విద్రోహులో, ఉగ్రవాదులో కారు. పొట్ట పోసుకోవడానికి వచ్చిన విద్యార్థులపై మానవీయంగా వ్యవహరించడం అమెరికా బాధ్యత. అమెరికాలో బోగస్ విశ్వవిద్యాలయాలున్న మాట నిజం. అటువంటివాటిలో కొందరు విదేశీ విద్యార్థులు చేరుతున్నదీ నిజమే. ఈ అక్రమ పోకడల ను మార్గాలను అరికట్టాలంటే, అమెరికా అధికారులు చేయాల్సింది ప్రమాణాలు లేని విశ్వవిద్యాలయాలను అరికట్టడం. నిబంధనలను కఠినంగా అమలుచేయడం. కానీ బోగస్ విశ్వవిద్యాలయాన్ని నెలకొల్పి విద్యార్థులను ప్రలోభపెట్టి, శిక్షించడం ఎంతవరకు నైతికమనే ప్రశ్న తలెత్తుతున్నది. అమెరికాలో చట్టానికి చిక్కిన విద్యార్థులు తప్పు తెలిసి చేసినా ఏ పరిస్థితుల్లో చేశారనేది కూడా పరిగణనలోకి తీసుకోవాలె. సాధారణంగా అమెరికాకు భారతీయ విద్యార్థులు రుణం తీసుకొని వెళ్తారు. రెండేండ్ల చదువు తర్వాత ఉద్యోగానికి అనుమతి లభిస్తుందో లేదో తెలువదు. తీరా ఉపాధి వీసా లభించకపోతే మరో రెండేండ్ల కోర్సులో చేరి అక్కడే కొనసాగుతారు. ఫీజుల కోసం, బతుకడానికి కష్టాలు మొదలవుతాయి. ఇవన్నీ తమను ప్రేమతో పెంచిన తల్లిదండ్రుల కు కూడా చెప్పుకోలేని దయనీయస్థితి వారిది. కళాశాలలో చేరిన మొదటిరోజు నుంచే ఐచ్ఛిక ఆచరణాత్మక శిక్షణ (ఓపీటీ) లభించిందీ అంటే ఆ విశ్వవిద్యాలయంపై అనుమానం రావలిసిం దే. కానీ అటువంటి విద్యాసంస్థ దొరుకడమే మహాభాగ్యంగా విద్యార్థులు భావిస్తారు. అక్కడి పరిస్థితిపై అందరికి పూర్తి అవగాహన ఉండదు. పల్లె నుంచి పట్నం పోయినా, అమెరికా తదితర దేశాలకు వెళ్ళినా వలసపోయిన వారి ఆలోచనాధోరణిపై తమకన్నా ముందువచ్చిన వారి అనుభవాల ప్రభావం ఉంటుంది. అమెరికా పాలకు లు తమకు చౌకగా శ్రమజీవులు కావాలనుకున్నప్పుడు, చట్ట విరుద్ధంగా ఉంటున్న వారిపట్ల, చదువుతూ ఉద్యోగాలు చేస్తున్న వారిపట్ల చూసీ చూడనట్టు వ్యవహరించారు. ఈ అనుభవాలె ఇక్కడినుంచి అనేకమంది యువతీ యువకులు అప్పుచేసి అమెరికా వెళ్ళడానికి ప్రేరణగా మారాయి. కానీ అమెరికా పాలకులు తమ అవసరం తీరిన తర్వాత నిబంధనలను కఠినంగా అమలుచేస్తున్నారు. ఈ విధానపరమైన మార్పు విద్యార్థుల నెత్తిపై పిడుగుపాటుగా మారింది. తల్లిదండ్రులు ఎంతో ప్రయాసపడి అమెరికాకు పంపిస్తే, ఉత్త చేతులతో తిరిగిరావడం విద్యార్థులకు బాధగానే ఉంటుంది. కానీ మెడపట్టి గెంటుతున్నప్పుడు, గౌరవంగా తిరిగివచ్చి స్వదేశంలో కానీ మరో దేశంలో కానీ తమ ప్రతిభా పాటవాలను ప్రదర్శించడమే ఉత్తమమైన మార్గమని న్యాయనిపుణులు సూచిస్తున్నారు. అమెరికాలో దిక్కుతోచకుండా ఉన్న విద్యార్థులను ఆదుకోవడానికి టీఆర్ఎస్ అనుబంధ విభాగం, కొన్ని ప్రవాస సంస్థలు చేస్తున్న కృషి అభినందనీయమైన ది. తెలంగాణ సమాజం కూడా వచ్చే విద్యార్థులకు నైతిక మద్దతు ఇవ్వాలె. తప్పయినా ఒప్పయి నా అమెరికా ప్రభుత్వం తన అవసరాలకు తగినట్టు తన విధానాలను అమలుచేస్తున్నది. కానీ మనం చేయవలసిందేమిటనేది కూడా ఆలోచించాలె. భారత ప్రభుత్వం ఇబ్బందుల్లో ఉన్న విద్యార్థులను ఈ సంక్షోభం నుంచి గట్టెక్కించడానికి తన శక్తిమేర కృషిచేయాలె. ఈ సమస్యను ఇక్కడి తో వదిలేయకూడదు. కేంద్ర ప్రభుత్వం, భారతీయ సమాజం ఈ పరిస్థితులపై మరింత విస్తృత చర్చ జరుపాలె. ఒకప్పుడు వైద్యులు, ఆ తర్వాత ఇంజినీర్లు - ఇంకా భిన్నరకాల ఉన్నత విద్యావంతులను అమెరికా అవసరాలకు తగినట్టు తయారుచేయడం తప్ప మనకు గత్యంతరం లేదా అనేది నిపుణులు ఆలోచించాలె. యువతకు ఇతర దేశాలకు వెళ్ళవలసిన పరిస్థితులు ఎందుకు ఏర్పడుతున్నాయి?

## స్పందనకు పలు వినతులు



శ్రీకాకుళం : స్పందన కార్యక్రమానికి పలు వినతులు వచ్చాయి. సోమవారం ఉదయం కలెక్టర్ కార్యాలయ ప్రాంగణంలోని ప్రజా ఫిర్యాదుల విభాగంలో ఫిర్యాదుల విభాగాన్ని జిల్లా కలెక్టర్ జె.నివాస్, సంయుక్త కలెక్టర్ డా. కె.శ్రీనివాసులు, సహాయ కలెక్టర్ ఎ.భార్గవతేజ స్పందన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వివిధ ప్రాంతాల నుండి అర్జీదారులు తమ సమస్యలను కలెక్టర్ కు విన్నవించారు. శ్రీకాకుళం రూరల్ మండలం రాగోలు నుండి జవ్వాది అమ్మాయి తన అర్జీని ఇస్తూ గృహాలు ఉన్నవారికి గృహ స్థలాలు మంజూరుచేసారని, కాని తనకు ఎటువంటి స్థలంగాని, ఇళ్లుగాని లేకపోయినప్పటికీ తనకు ఏమీ మంజూరుచేయలేదని ఫిర్యాదు చేసారు. కావున తనకు తగిన న్యాయం చేయాలని కోరారు. శ్రీకాకుళం రూరల్ మండలం గూడెం నుండి వంజరాపు చిన్నమ్మడు అర్జీని ఇస్తూ తమ కుటుంబం కూలీపనులతో జీవనం సాగించుకుంటున్నామని, అయితే తమకు ఇప్పటివరకు ఎటువంటి ఇల్లుగాని, స్థలం గాని లేదని, ప్రస్తుతం తాము గృహ స్థలం కొరకు దరఖాస్తు చేసుకోవడం జరిగిందని, కావున తనకు ప్రభుత్వ స్థలాన్ని మంజూరుచేయాలని కోరారు. వీరఘట్టం మండలం బూరుగ నుండి దాకోజీ సూరీడమ్మ అర్జీని ఇస్తూ తనకు వితంతు పింఛను ఇస్తున్నారని, అయితే గత 6 మాసాలుగా పింఛనును నిలిపివేసారని, కావున దానిని పునరుద్ధరించాలని కోరారు. శ్రీకాకుళం రూరల్ మండలం కనుగులవానిపేట నుండి కనుగుల అశ్వని అర్జీని ఇస్తూ ఇదివరలో నిరుపేదలకు పట్టా భూములు ఇచ్చేవారని, ఆ విధానంలో తమకు పట్టాభూములను ఇచ్చి తమ కుటుంబాన్ని ఆదుకోవాలని కోరారు. గార మండలం శ్రీకూర్మం నుండి ఇప్పిలి నాగరాజు అర్జీని సమర్పిస్తూ తనకు పుట్టుకతో కడుపులో కణితి ఉందని, ప్రస్తుతం తన వయస్సు 19 సం.రంలు కాగా, కణితి సమస్యతో చాలా బాధపడుతున్నానని, ఎటువంటి పని చేయలేకపోతున్నానని చెప్పారు. కావున తనకు పింఛను మంజూరుచేయాలని కోరారు. పొందూరు నుండి సవ్వారి వెంకటలక్ష్మి అర్జీని సమర్పిస్తూ తనకు చెందిన ఫ్యామిలి బెనిఫిట్స్ కొరకు సరుబుజ్జిలి తహశీల్దారు కార్యాలయంలో అర్జీని సమర్పించినప్పటికీ ఇంతవరకు ఫ్యామిలీ సర్టిఫికేట్ మంజూరుచేయలేదని, అడిగితే కోర్టును ఆశ్రయించండని సలహా ఇస్తున్నారని ఫిర్యాదుచేసారు. కావున తనకు తగిన న్యాయం అందించాలని కోరారు. నరసన్నపేట నుండి మత్స్య అమ్మాయమ్మ అర్జీని సమర్పిస్తూ తన రేషను కార్డు ఆన్ లైన్ లో ప్రభుత్వ ఉద్యోగిగా వస్తుందని, ఆ సమస్యను పరిష్కరించాలని కోరారు.

శ్రీకాకుళం రూరల్ మండలం చాపురం నుండి రెడ్డి మాధవి అర్జీని ఇస్తూ జగనన్న అమ్మఒడి డబ్బులు ఇంతవరకు తన బ్యాంకు ఖాతాలో జమకాలేదని ఫిర్యాదు చేసారు. కావున ఇప్పటికైనా దాన్ని మంజూరుచేయాలని కోరారు.

ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ పథక సంచాలకులు ఎ.కళ్యాణ చక్రవర్తి, జిల్లా నీటియాజమాన్య సంస్థ పథక సంచాలకులు హెచ్.కూర్మారావు, సర్వ శిక్ష అభియాన్ ప్రాజెక్ట్ అధికారి పైడి వెంకటరమణ, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.యం.చెంచయ్య, మత్స్యశాఖ సంయుక్త సంచాలకులు డా. వి.వి.కృష్ణమూర్తి, గ్రామీణ నీటి సరఫరా విభాగం పర్యవేక్షక ఇంజినీర్ టి.శ్రీనివాసరావు, గృహనిర్మాణ సంస్థ పథక సంచాలకులు టి.వేణుగోపాల్, బి.సి.కార్పొరేషన్ కార్యనిర్వాహక సంచాలకులు జి.రాజారావు, సాంఘిక సంక్షేమ శాఖ ఉపసంచాలకులు కె.వి.ఆదిత్యలక్ష్మి, యస్.సి.కార్పొరేషన్ కార్యనిర్వాహక సంచాలకులు సిహెచ్.మహాలక్ష్మి, జిల్లా విద్యాశాఖాధికారి కుసుమ చంద్రకళ, ఇతర జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జనవాసాల మధ్య సెల్ టవర్ నిర్మించవద్దు



నర్సీపట్నం : జనావాసాల మధ్య సెల్ టవర్ నిర్మించ వద్దంటూ మాకవరపాలెం మండలం కొండలఅగ్రహారం గ్రామస్థులు నర్సీపట్నం ఆర్డీవో కె.లక్ష్మీశివజ్యోతికి సోమవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా గ్రామస్థులు మాట్లాడుతూ గ్రామంలో ఇమ్మానుయేల్ ఆసుపత్రి ఎదురుగా గల ఇళ్లు, చర్చి, నర్సింగ్ కాలేజీ పరిధిలోని శ్మశాన వాటికలో జియో టవర్ నిర్మిస్తున్నారన్నారు. దాని పరిధిలో గల వారంతా దాన్ని తిరస్కరిస్తున్నారన్నారు. కానీ వారి మాట వినకుండా పంచాయతీ సెక్రటరీ దీని నిర్మాణానికి అనుమతి ఇచ్చారన్నారు. ఇక్కడ సెల్ టవర్ నిర్మిస్తే రేడియేషన్ వలన ప్రజలు అనారోగ్యం బారిన పడుతారన్నారు. కావున జనవాసాల మధ్య సెల్ టవర్ నిర్మాణాన్ని ఆపివేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు పి.సత్తిలోవ, రాజులక్ష్మి, లక్ష్మి, దేముడు, ఎస్.నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గౌరీపరమేశ్వరుల సంబరాలు

గొలుగొండ : చీడిగుమ్మల గ్రామంలో గౌరీపరమేశ్వరుల సంబరాలు ఘనంగా జరిగాయి. వేకువజాము నుండే మహిళలు అభిషేకాలు, పూజలు నిర్వహించారు. గ్రామ పురవీధుల్లో పార్వతీపరమేశ్వరులను ఊరేగిస్తూ సంబరాలు చేశారు.

108 కావెడిలతో పిండి వంటలు తయారీ చేసే గౌరీపరమేశ్వరులకు అర్పించారు. ఈ కార్యక్రమంలో వైసిపి మండల నాయకులు సుర్ల గిరిబాబు, కసిరెడ్డి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



## గిరిజనులకే మైనింగ్ హక్కులు కల్పించాలి



అనంతగిరి : విశాఖ ఏజెన్సీ ప్రాంతంలో బ్రతుకుతెరువు కోసం వలస వచ్చిన వ్యాపారులు గిరిజన సంస్కృతి సంప్రదాయాలను విస్మరించే ప్రమాదాలు జరుగుతున్న సందర్భంగా గిరిజన జేఏసి నాయకులుమల్లేశ్వరావు, మోసియా ఆధ్వర్యంలో మండలకేంద్రంలో సోమవార జెఏసీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాణిక్యం గంగాధరస్వామి మాట్లాడుతూ అరకు అనంతగిరి తదితర మండలాల్లో గిరిజన నేతరులు వ్యాపార నిత్యా వచ్చి ఎటువంటి అనుమతులు లేకుండా గూడరాలు నిర్మాణాలు చేపట్టి మైదాన ప్రాంత మహిళలు ను రప్పించివ్యభిచారి ఊబిలో దింపుతున్నారని అక్కడి గిరిజనులు ప్రశ్నించి వెంటనే కాలిచేయమని అడగా పోలీసులను ఉపయోగించి అక్రమ అరెస్టులు పాల్పడ్డారని ఆవేదనచెందారు. ఇటువంటి అసంఘీటిత కార్యక్రమాలు జరగకుండా ఉండాలంటే గిరిజనుల్లో చైతన్యం కావాల్సినసమయం ఆసన్నమైనదనిజేఏసీ నాయకులు మాణిక్యం శెట్టి గంగాధర్ స్వామితదితరులు తెలిపారు. సున్నితమైన 5 వ షెడ్యూల్ ప్రాంతంలో ఇలాంటి అసంఘీటిత కార్యక్రమాలు జరగకుండా అడ్డుకోవలసిన రక్షణగా నిలువవలసిన అధికారులే అక్రమ అరెస్టులకు పాల్పడుతన్నారని రక్షించే అధికారులే భక్షిస్తుంటే రక్షించేవాడు ఎవడని ఆవేదనచెందారు.మండలంలో జరుగుచున్న అక్రమ మైనింగ్ లైసెన్స్ రద్దుచేయాలని, అలాగే సురేష్ అక్రమ అరెస్టుకు నిరసనగా ఈనెల 29న మన్యంభందుకు పిలుపు నిచినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో అఖిలపక్షణాయులు ఆనందరావు, బుజ్జిబాబు గంగరాజు, చంద్రరావు, నరాజి ఆనందరావు, మురళి, ఎస్ రాంబాబు, దేముడు రామచందర్, తధితర నాయకులు పాల్గొన్నారు.

## 'అంబికాస్' రెస్టారెంట్ ప్రారంభం



విశాఖపట్నం : విజయవాడ వారి అంబికాస్ క్యాటరింగ్ ఈవెంట్స్ ఆర్గనైజేషన్ వారి అంబికాస్ రెస్టారెంట్ మద్దిలపాలెం దగ్గర ఘనంగా ప్రారంభమైంది. విశాఖసిటీ పరిధి లో కాకతీయ కన్వెన్షన్ సెంటర్ సముదాయం లో అంబికాస్ రెస్టారెంట్ ప్రారంభోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు డైరెక్టర్స్ కిలారు వెంకట శివాజి మాటాడుతూ మా రెస్టారెంట్ లో ఫ్యామిలీ రెస్టారెంట్, కిట్టీ పార్టీలు, సదుపాయాల కలవు, రుచికరమైన వెజ్ నాన్ వెజ్ లభించునన్నారు. కేటరింగ్ సదుపా యం కలదన్నారు. మా రెస్టారెంట్ లో పెద్ద ఫంక్షన్స్ జరుపుకునే విధంగా విశాలమైన రూమ్ లు అందుబాటులోత ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో జశ్వంత్, కార్తీలు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో అన్ని ప్రాంతాలు అభివృద్ధి చెందాలి

**- వైసిపి ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ - వైసిపి యువనాయకులు , డీసీసీబి చైర్మన్ యు సుకుమార్ వర్మ**



అచ్యుతాపురం : రాష్ట్రంలో అన్ని ప్రాంతాలు అభివృద్ధి చెందాలని సీఎం జగన్ మోహన్ రెడ్డి మూడు రాజధానులుగా ఏర్పాటు చేస్తుంటే , టిడిపి నాయకులు తమ స్వార్థం కోసం విశాఖ రాజధాని రాకుండ అడ్డుకోవడం దుర్మార్గమని వైసిపి యువనాయకులు , డీసీసీబి చైర్మన్ యు సుకుమార్ వర్మ (తేజ) అన్నారు . సోమవారం స్థానిక వైసిపి కార్యలయం నుండి వైసిపి యువజన విభాగం ఆధ్వర్యంలో మూడు రాజధానుల ముద్దు , ఉత్తరాంధ్ర ద్రోహి చంద్రబాబు అంటూ నిర్వహించిన బైక్ ర్యాలీలో ఆయన పాల్గొని మాట్లాడారు . రాష్ట్ర అభివృద్ధిని అడ్డుకుంటున్న వారు చరిత్ర హీనులుగా మిగిలిపోతారన్నారు .అనంతరం చంద్రబాబు దిష్టి బొమ్మను దగ్ధం చేసి నిరసన వ్యక్తం చేశారు . ఈ కార్యక్రమంలో వైసిపి జిల్లా రూరల్ యువజన అధ్యక్షులు లాలం రాంబాబు , పెన్మత్స వెంకటపతిరాజు (లోటస్ రాజు) మండల కన్వీనర్ మారిశెట్టి సూర్యనారాయణ , నర్మాల కుమార్ , దేశంశెట్టి శంకరరావు , కూండ్రపు వెంకునాయుడు , చేపల వెంకటరమణ , వాసుపల్లి శ్రీనివాసరావు , పోలవరపు పారునాయుడు , గంగిరి రవి తో పాటు నియోజకవర్గ వైసిపి నాయకులు , కార్యకర్తలు అదిక సంఖ్యలో పాల్గొన్నారు .

# సంకీర్తన

## కష్టాలు తీర్చు కాలాంజనేయుడు



ఆయా క్షేత్రాలలో .. వివిధ రూపాలలో పూజలు అందుకుంటూ ఉంటాడు. భక్తాంజనేయుడు .. దాసాంజనేయుడు .. యోగాంజనేయుడు .. ప్రసన్నాంజనేయుడుగా ఆయన భక్తులచే పూజాభి,షేకాలు అందు కుంటూ ఉంటాడు. అలాంటి హనుమంతుడు 'కాలాంజనే యుడు'గా పూజలు అందుకునే ఆలయం హైదరాబాద్ - అత్తాపూర్ లోదర్శనమిస్తుంది. ప్రాచీనకాలం నాటి 'అనంత పద్మనాభస్వామి' ఆలయ ప్రాంగణంలో కాలాంజనేయస్వామి కొలువుదీరి కనిఎస్తుంటాడు. అక్కన్న - మాదన్నలు ఈ ఆలయాన్ని నిర్మించినట్టుగా చెబుతారు. ఇక్కడ హనుమంతుడు నల్లని రూపంలో దర్శనమిస్తూ ఉంటాడు గనుక, కాలాంజనేయస్వామిగా పిలుస్తుంటారు. స్వామివారికి సిందూరం కాకుండా సంపెంగ తైలం పూయడం ఇక్కడి ప్రత్యేకత. స్వామివారు ఇరువైపులా శంఖు చక్రాలు కలిగి ఉండటం విశేషం. ఇక్కడి స్వామి వారిని పూజించడం వలన .. అంకితభావంతో ఆయనని సేవించడం వలన కష్టాలు తొలగిపోతాయని భక్తులు చెబు తుంటారు. దోషాలు .. పాపాలు తొలగిపోయి ఆయురారోగ్యాలు చేకూరతాయని విశ్వసిస్తుంటారు.

## శని ప్రభావాన్ని తొలగించే శివుడు

సాధారణంగా కొన్ని శైవ క్షేత్రాలలో రాహు .. కేతు సంబంధమైన పూజలు, శని ప్రభావాన్ని తొలగించే పూజలు జరుగుతుంటాయి. అలాంటి ప్రాచీనమైన క్షేత్రాలలో ఒకటిగా ఆదిలాబాద్ జిల్లాలోని 'సిరిచెల్మ' దర్శనమిస్తుంది. ఇక్కడ స్వామి స్వయంభువుగా వెలిశాడని స్థలపురాణం చెబుతోంది. స్వామి ఇక్కడ ప్రత్యక్షంగా తిరుగాడటం జరిగిందని చెబుతుంటారు.ఈ గ్రామస్తులంతా స్వామిని అత్యంత భక్తిశ్రద్ధలతో పూజించేవారట. అలాంటి గ్రామం ఒకసారి తీవ్రమైన కరువు బారినపడటం జరిగింది. ఎక్కడా నీళ్లు లేకపోవడంతో, గ్రామస్తులకు ఏం చేయాలో పాలుపోక ఆందోళన చెందసాగారు. అలాంటి పరిస్థితుల్లో స్వామివారు ఒక బాలుడి రూపంలో వచ్చి వాళ్లకి ధైర్యం చెప్పాడు. ఆ తరువాత తెల్లవారేసరికి స్వామి ఆ గ్రామంలో పెద్ద చెరువును తవ్వాడు. అప్పటి నుంచి ఆ చెరువు వాళ్ల జీవనాధారంలో ప్రధాన భాగమైంది.స్వామివారు ప్రత్యక్షంగా వచ్చి తమ కష్టాలను తీర్చాడు కనుక, అందుకు కృతజ్ఞతగా ఆ గ్రామ స్తులు ఆయనని అను నిత్యం సేవిస్తూ వస్తు న్నారు.

తమ గ్రామాన్ని సదారక్షి స్తున్నవాడు ఆ సదా శివుడేనని విశ్వసిస్తుం టారు. ఆయా పుణ్య తిథుల్లో ఆయనని మరింతగా సేవించి తరిస్తుంటారు. స్వామిని ఆరాధించడం వలన సమస్త పాపాలు .. దోషాలు నశిస్తాయని అనుభవపూర్వకంగా చెబుతుంటారు.



# పాఠశాల అభివృద్ధికి, అమ్మ ఒడికి విరాళం

## అమ్మ ఒడికి కృతజ్ఞతలు తెలిపిన మహిళ



విశాఖపట్నం : ముఖ్యమంత్రిగా చేపట్టిన అమ్మ ఒడి కార్యక్రమానికి కృతజ్ఞతలు తెలుపుతూ ఒక మహిళ పాఠశాల అభివృద్ధి కొరకు రూ.5000/- విరాళం ఇచ్చారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన స్పందన కార్యక్రమం లో ఆమె ఈ విషయాన్ని తెలియజేస్తూ జిల్లా కలెక్టర్ వినయ్ చంద్ గారికి రాతపూర్వకంగా దరఖాస్తు సమర్పించారు. పరవాడ మండలం గొర్లెవాని పాలెం గ్రామానికి చెందిన దమ్ము ఉషారాణి ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన పథకాలలో తమను ఎంపిక చేయడం పట్ల కృతజ్ఞతలు తెలియజేశారు. ఆమె నుండి దరఖాస్తు స్వీకరించిన కలెక్టరు ఆమెను అభినందించారు. మన ముఖ్యమంత్రి గారు స్కూలు అభివృద్ధి కొరకు నిధులు స్వచ్ఛందంగా ఇష్టపూర్వకంగా ఇవ్వమని తెలిపిన సందర్భంగా నేను సంతోషంగా రూ 5 వేలు (అక్షరముల ఐదువేల రూపాయలను) దేశపాత్రునిపాలెం స్కూలు అభివృద్ధి కొరకు నేను, నా కుటుంబము ఇవ్వటానికి నిర్ణయించుకొని కలెక్టర్ గారికి ఈ విషయం తెలియజేయుటకు సంతోషపడుతున్నారు అని ఆమె తెలిపారు. అదే విధంగా ముఖ్యమంత్రి చెప్పినట్లు మూడు రాజధానులు ముద్దు అమరావతి కూడా ముద్దు అనే నినాదంతో గవర్నమెంట్ వారికి నా మద్దతు తెలుపుతున్నాను అని తెలిపారు వైయస్ రాజశేఖర్ రెడ్డి గారి ప్రభుత్వంలో అమలుపరిచిన భూతగాదాలు పరిష్కరించుటకు చేసిన చట్టాన్ని మరలా తీసుకు రాగలరని ఉన్నట్లు వెల్లడించారు.

## డయల్ యువర్ కమిషనర్‌కు 10 ఫిర్యాదులు



విశాఖపట్నం :- జి.వి.యం.సి ప్రధాన కార్యాలయంలో సోమవారం నిర్వహించిన డయల్ యువర్ కమిషనర్ (నెంబరు 1800-4250-0009) కార్యక్రమానికి 10 ఫిర్యాదులు అందాయి. జివియంసి కమిషనర్ డా.జి.సృజన డయల్ యువర్ కమిషనర్ కార్యక్రమానికి హాజరై పలువురి నుండి వచ్చిన ఫోన్ కాల్స్‌కు సమాధానం చెప్పారు. ఇందులో ఒకటవ జోన్‌కు సంబంధించి ఒకటి, రెండవ జోన్‌కు సంబంధించి ఒకటి, నాలుగవ జోన్‌కు సంబంధించి ఒకటి, ఐదవ జోన్‌కు సంబంధించి 3, ఆరవ జోన్‌కు సంబంధించి రెండు, అనకాపల్లి జోన్‌కు సంబంధించి రెండు ఫిర్యాదులు అందాయి. సంబంధిత అధికారులు ఫిర్యాదులను స్వయంగా పరిశీలించి మూడురోజులులోగా నివేదిక సమర్పించాలని కోరారు.


**CHANGE OF NAME**

**I, CHENNAKUPPI PURNA NAGA VENKATA CHANDRIKA** (Old name) W/ 0. CHINNAKUPPU SWAMY NATARAJ, R/O.D.No-53-40-16/1, KRM COLONY, MADDILAPALEM, VISAKHAPATNAM-530013. Changing my name from **CHENNAKUPPI PURNA NAGA VENKATA CHANDRIKA** (Old name) to NATARAJ CHANDRIKA (NEW NAME), henceforth I am being called as NATARAJ CHANDRIKA (NEW NAME) for all purposes.

**CHANGE OF NAME**

**I, CHENNAKUPPI NATRAJ** (Old name) S/o. CHINNAKUPPU SWAMY, R/O.D.No-53-40-16/1, KRM COLONY, MADDILAPALEM, VISAKHAPATNAM-530013. Changing my name from **CHENNAKUPPI NATRAJ** (Old name) to **CHINNAKUPPU SWAMY NATARAJ** (NEW NAME), henceforth I am being called as CHINNAKUPPU SWAMY NATARAJ (NEW NAME) for all purposes.


## దరఖాస్తుల స్వీకరణ

కాకినాడః జిల్లా ఆరోగ్య కుటుంబ సంక్షేమ సొసైటీ కాకినాడ నందు ఎస్.టి.ఎస్.-1 , బి.టి.హెచ్.వి-5, ఎల్.టి.-1 పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానించడమైనదని జిల్లా క్షయ నివారణాధికారి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పోస్టులు దరఖాస్తుల కొరకు జిల్లా క్షయ నివారణాకేంద్రం రూమ్ నెంబరు 63, జిజిహెచ్ క్యాంపస్, కాకినాడ ఆఫీస్ నందు సంప్రదించవచ్చునని ఆయన తెలిపారు. దరఖాస్తుదారులు తమ దరఖాస్తులను ఈ నెల 31వ తేదీ నాటికి జిల్లా క్షయనివారణాధికారి వారికి అందజేయాల్సి ఉంటుందని జిల్లా క్షయ నిదవారణాధికారి,


**పత్రికా ప్రకటన**

**ఈ దిగువ తెలుపబడిన నంబర్లు గల వాహనములు రిపేర్ నిమిత్తమై మా సర్వీస్ సెంటర్ లో ఇచ్చి చాలా రోజులైనను ఆ వాహనములను విడుదల చేసుకొని వెళ్ళుట జరుగలేదు. దాని నిమిత్తం ఈ వాహనముల యొక్క యజమానులు లేదా హైపోథికేటర్స్ వారు తగిన ఆధారిత పత్రాలతో 15 దినముల లోపల మమ్మల్ని సంప్రదించి మాకు చెల్లించాల్సిన బిల్లు మరియు ఇతరత్రా రుసుములు చెల్లించి ఆ వాహనములు విడుదల చేసుకొని వెళ్లవలెను లేనిచో ఆ వాహనములు స్క్రాప్ నకు అమ్మి వేయబడును.**

**వాహనముల యొక్క నెంబర్లు:**

**AP 31 AZ 0044 VERITO**

**MH 06 AW4694 BOLERO**

**Neon Motors Private Limited,**
**NH-16 Opposite BPCL petrol bunk,**
**GAJUWAKA, SHEELANAGAR,**
**VISAKHAPATNAM -12**
**Cell No : 95814 43535**



**IN THE HONOURABLE COURT OF I ADDITIONAL SENIOR CIVIL JUDGE AT VISAKHAPATNAM**

E.A. 117/ 2019 in E.A. 172/ 2014
in E.P. 52/ 2013 in O.S. 404/ 1995

Between:
Ravada Victor Lauranson (died)
Ravada Daniel Bhaskar Ratnam and another .. Petitioner / LRs of DHr.
And:
Smt. Moyya Analinamma (died)
Muvva Rupas and others .. Respondents/ Jdrs.

**NOTICE**

To

**R-23 :** Palila Rosy w/o Suri Babu, Christian, aged 45 years, residing at D.No. 44-15-18, Vinayaka Temple, 2nd Lane, New Colony, Visakhapatnam - 16.
.... 23rd Respondents

Whereas the above petitioners who are incidentally legal heir of the deceased sole Dhr and they filed above application to bring you and others as the legal heirs of the deceased 12th Jdr i.e. Smt. Chimmeti Baby Florence, in the above matter to effectively prosecute the EP proceedings on demise of sole DHr. wherein the court order notice to you and posted to **06/ 02/ 2020** for notice hearing.

You are hereby called upon to appear before the above court on **06-02-2020 at to 10.30 a.m.** either in person or through advocate failing which the petition will be decided in your absence.

By Court Order

**P. Narayana Murthy**
Advocate for petitioners
50-48-15/6, Flat-SF 1, Road No. 10,
P & T Colony, Seethammadhara
Visakhapatnam-13


## స్పందనకు 746 దరఖాస్తులు



విశాఖపట్నం : సోమవారం కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన స్పందన కార్యక్రమానికి 746 దరఖాస్తులు వచ్చాయి. విశాఖ నగరం, జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజలు వచ్చి దరఖాస్తులు, ఫిర్యాదులు సమర్పించారు. జిల్లా కలెక్టర్ వి.వినయ్ చంద్ ప్రజల నుండి దరఖాస్తులు ఫిర్యాదులు స్వీకరించారు.

ప్రభుత్వ పథకాలను మెచ్చుకుంటూ కృతజ్ఞతతో అమ్మ ఒడి కార్యక్రమానికి రూ.5 వేలు విరాళం ప్రకటిస్తూ స్వచ్ఛందంగా వచ్చిన పరవాడ మండలం గొర్లివానిపాలెం గ్రామానికి చెందిన దమ్ము ఉషారాణి ని కలెక్టరు అభినందించారు. స్పందన కార్యక్రమంలో సంయుక్త కలెక్టర్ లు ఎల్.శివ శంకర్, ఎం.వేణుగోపాల రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి ఎం.శ్రీదేవి, రెవిన్యూ డివిజనల్ అధికారి పెంచల కిషోర్, స్త్రీ శిశు సంక్షేమ శాఖ పి డి సీతా మహాలక్ష్మి , స్పందన సెల్ పర్యవేక్షకులు నాగరాజు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## చిత్తశుద్ధి, కార్యదీక్షతో పనిచేయాలి

### , అనంతగిరి మండల తహసీల్దార్ వెంకట వర్రప్రసాద్



అనంతగిరి : తహసిల్దార్ కార్యాలయంలో అనంతగిరి తాసిల్దార్ వెంకట వర్రపసాద్ ఉత్తమ తాసిల్దార్ గా గణతంత్ర దినోత్సవం రోజున జిల్లా కలెక్టర్ ఉత్తమ అధికారి గా అవార్డు అందుకున్న సందర్భంగా తాహసిల్దార్ కార్యాలయం సిబ్బంది ఆయనకు ఘనంగా సన్మానం చేసి తిరి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిత్తశుద్ధితో కార్యదీక్షతో పని చేసిన ఎడల ప్రజల్లో గౌరవం అభిమానము అధికారుల మన్నలను పొందవచ్చని వారన్నారు ఈ కార్యక్రమంలో మండల తహసీల్దార్ వీఆర్వో లు వీఆర్ఏ లు,ఆర్ఐలు, మిగతా సిబ్బంది పాల్గొన్నారు.

## సీఆర్ఓ అధ్యక్షులు వికాస్ పాండే కు డాక్టరేట్ ప్రదానం



విశాఖపట్నం : వినియోగదారుల హక్కులు-బాధ్యతల కోసం ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చేశీదుకు నిర్విరామంగా పలు కార్యక్రమాలు చేపడుతూ మరో పక్క సోషల్ వర్కర్ గా ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న కన్స్యూమర్ రైట్స్ ఆర్గనైజేషన్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు, తెలంగాణ ఇన్ చార్జ్, మదర్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు వికాస్ పాండే సేవలను గుర్తించి గ్లోబల్ ట్రంప్ యూనివర్సిటీ ఊటీలోని ఫర్న్ హిల్ రాయల్ ఫ్యాలెస్ లో గౌరవ డాక్టరేట్ ను ప్రధానం చేసింది. విశాఖ నగరానికి చెందిన వికాస్ పాండే పది హేనేళ్ల క్రితమే మదర్ చారిటబుల్ ట్రస్ట్ ప్రారంభించి నిర్విరామంగా పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ వస్తున్నారు.విశాఖ తో పాటు మిగతా అన్ని జిల్లాల్లో కూడా ట్రస్ట్ నుంచి పలు కార్యక్రమాలు నిర్వహించారు.

ముఖ్యంగా విద్యార్థినిలు, మహిళల రక్షణ కోసం పలు స్థానిక ప్రభుత్వ సంస్థలు, పోలీసులతో కలిసి ఎన్నో కార్యక్రమాలు చేపట్టారు. నిరుపేద విద్యార్థులకు, మహిళలకు,వితంతువులకు బాసటగా నిలిచారు. ఇక కన్స్యూమర్ రైట్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో నిర్వహించే పలు కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొన్నారు.2013 లో కన్స్యూమర్ రైట్స్ ఆర్గనైజేషన్ కు విశాఖ జిల్లా కార్యదర్శిగా పని చేసారు. తర్వాత స్టేట్ సెక్రటరీ గా, స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ గా, ఆ తర్వాత స్టేట్ ప్రెసిడెంట్ పనిచేశారు.గత నాలుగేళ్ళ నుంచి రాష్ట్ర అధ్యక్షులుగా ఆయన కొనసాగుతున్నారు. కన్స్యూమర్ రైట్స్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా 450 కి పైగా అవగాహన కార్యక్రమాలను నిర్వహించి ప్రజలను చైతన్య వంతులను చేశారు. తన అత్యుత్తమ సేవలకు గాను 2018లో రాష్ట్ర ప్రభుత్వం చే నేషనల్ కన్స్యూమర్ డే సెలెబ్రేషన్స్ సందర్భంగా స్టేట్ ప్రెస్టీజియస్ అవార్డు ను అందుకున్నారు. అదే ఏడాది జనవరి 26న రిపబ్లిక్ డే ను పురస్కరించుకుని విశాఖ జిల్లా కలెక్టర్ చే అవార్డును స్వీకరించారు. ఈ సందర్భంగా వికాస్ పాండే మాట్లాడుతూ ఈ గౌరవ డాక్టరేట్ పురష్కారం తన భాద్యతలను మరింత పెంచిందని చెప్పారు. వినియోగదారుల హక్కుల పై ప్రజలను మరింత చైతన్య వంతులను చేస్తామని చెప్పారు.ఇప్పటికే కొన్ని కేసుల్లో కూడా తాము విజయం సాధించామని వెల్లడించారు. భవిష్యత్ లో రాష్ట్ర వ్యాప్తంగా అవగాహన సదస్సులు,సమావేశాలను నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.

## పరోపకారంలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలి

### - జనసేన వీర మహిళ రెయ్యి రత్నం



గాజువాక: స్వార్థం వీడి తన సంపాదన లో ఎంతో కొంత పరోపకారనికి ఉపయోగించిన్నప్పు డే మనశ్శాంతి, సమాజంలో గుర్తింపు వస్తుందని 50వ జనసేన వీర మహిళ రెయ్యి రత్నం అన్నారు. జీవీఎంసీ 50వార్డ్ కొత్త దిబ్బపాలెంలో మడ్డు ఎరయ్య జనసేన పార్టీ ఆవిర్భావం నుంచి తాను ఒక సైనికుడుల పార్టీ కోసం పనిచేశాడు. అయితే అతను భౌతికంగా పుట్టుకతో వికలాంగుడు కావడంతో ఒక ముడుచక్రాల బండి పై తను జీవనం సాగిస్తున్నాడు. అయితే ఆ వాహనం మొత్తం పాడెయిపోయింది. అయితే ఈ విషయాన్ని కొత్త దిబ్బపాలెం జనసైనికులు ద్వారా తెలుసుకొన్న గాజువాక 50వార్డ్ జనసేన వీరమహిళ నాయకురాలు రెయ్యి రత్న తన సొంత నిధులతో సోమవారం అతనికి మూడు చక్రాల వాహనం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా రత్నం మాట్లాడుతూ ఇతరులకు ఎంతో కొంత సాహాయపడడం కనీస మానవ ధర్మం అని అన్నారు. ఈ కార్యక్రమంలో మొల్లి ఎల్లజి, కాంటుముచ్చు ఎర్రయ్య ,కదిరి అప్పలరాజు,కదిరి మురళి, గ్రామ యువత తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు విద్యాకమిటీ చేయూత



అచ్యుతాపురం : మండలంలో కొండకర్ల ఆదర్శ

పాఠశాల విద్యార్థులకు ఆ పాఠశాల విద్యాకమిటీ సభ్యులు తమ సొంత నిధులతో 100 వాటర్ బాటిల్ లను సోమవారం అందించారు . ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ ప్రభుత్వం పాఠశాలలో విద్యార్థుల కోసం ప్రవేశపెట్టిన నీటిగంట కార్యక్రమంలో భాగంగా రోజులో 4 సార్లు పిల్లలకు నీటిని త్రాగడానికి ఉద్దేశించిన కార్యక్రమానికి స్పందించి వాటర్ బాటిల్ లను అందించడం అబినంద నీయమన్నారు .

## విద్యార్థినులలో గ్రహించే స్థాయిని పెంచండి

### కేజీబీవీ జిల్లా ప్రత్యేక ప్లానింగ్ అధికారి కె సత్యప్రసాద్ ఆదేశాలు



నర్సీపట్నం : మండలంలోని వేములపూడి కేజీబీవీ ని జిల్లా ప్రత్యేక ప్లానింగ్ అధికారి కె సత్యప్రసాద్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. మధ్యాహ్నం పిల్లలతో కలిసి భోజనాలు చేసి పలు విషయాలపై ఆరా తీశారు. అనంతరం పదవ తరగతి విద్యార్థులతో సమావేశమై వారి యొక్క పఠన స్థాయి వివిధ సబ్జెక్టులు పై వారికున్న పట్టు ను పరిశీలించారు. అనంతరం 6వ తరగతి విద్యార్థులతో సమావేశమై వారు ఎలా వింటున్నవి ఎంతవరకు గ్రహిస్తుంది అనే విషయంపై పలు సబ్జెక్టులపై ఆయన ఆరా తీశారు.

అనంతరం ప్రత్యేక అధికారిగా ఉన్న కె. భవాని కి సిబ్బందికి ఆయన పలు సూచనలు ఇచ్చారు. అనంతరం ఆయన నాతవరం మండల పర్యటన కై ఉపక్రమించారు.

## షార్ట్‌హ్యాండ్ హైస్పీడ్ పరీక్షల్లో పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థిని ప్రతిభ

భీమునిపట్నం: స్థానిక ప్రభుత్వ మహిళా పాలిటెక్నిక్ కళాశాలలో జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకలకు ముఖ్యఅతిథిగా హెచ్ పి సి ఎం చీఫ్ జనరల్ మేనేజర్ జి.రమా హాజరై జాతీయ పతాకాన్ని ఎగురవేశారు ఈ సందర్భంగా ఇటీవల తమిళనాడు ప్రభుత్వం నిర్వహించిన షార్ట్ హ్యాండ్ హైస్పీడ్ పరీక్షల్లో పాల్గొన్న పాలిటెక్నిక్ కళాశాల డిప్లమో కోర్స్ విద్యార్థిని ఎం జయ ఉత్తీర్ణులు రాలు అయినందున కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాసరావు అధ్యాపకులు అభినందించారు అలాగే విద్యార్థినికి హెచ్ పి సి.ఎల్ చీఫ్ జనరల్ మేనేజర్ రమ బహుమతి ప్రధానం చేశారు

## భీమిలి తాసిల్దార్‌కు ఉత్తమ తాసిల్దార్ అవార్డు

భీమునిపట్నం స్థానిక మండల తాసిల్దార్ కే వెంకట ఈశ్వర్ రావు కు జిల్లా స్థాయి ఉత్తమ తాసిల్దార్ గా ఎంపికయ్యారు ఈ మేరకు విశాఖ నగరంలో పోలీస్ గ్రౌండ్స్ లో జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో కలెక్టర్ వినయ్ చంద్ చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు. జిల్లాలో ఉత్తమ సేవలందించినందుకు ఆయనకు అవార్డు దక్కింది తాసిల్దార్ ఈశ్వర రావు ను భీమిలి కార్యాలయ సిబ్బంది అభినందించారు.

# చోడవరంలో ఘనంగా ఎలక్ట్రీషియన్ డే వేడుకలు

చోడవరం-పట్టణంలోని దుడ్డు వీధి నూకాంభికా కళ్యాణ మండపంలో ఎలక్ట్రీషియన్ డే వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. రేజేటి నరసింహాచార్యుల సభాధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఎలక్ట్రికల్ ఏఈ రామలింగేశ్వరరావు , లైన్ ఇనస్పెక్టర్ భూషణరావు, లైన్‌మేన్ సత్యనారాయణ, ఏఎల్ఎం సూరిబాబు ముఖ్యఅతిధులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏఈ రామలింగేశ్వరరావు మాట్లాడుతూ విధి నిర్వహణలో ఉన్న ఎలక్ట్రిషియన్లు తప్పని సరిగా భద్రత పరమైన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. డిపార్టుమెంట్‌కు సంబంధించిన సమస్యలు ఉంటే వెంటనే పరిష్కరించడం జరుగుతుందన్నారు. అందరూ సంఘీభావంగా ఉండి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని కోరారు. అనంతరం అతిధులకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. అంతకు ముందు పట్టణంలో కార్మికులు ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో చోడవరం డివిజన్ స్థాయి భవణ నిర్మాణ కార్మిక సంఘాల సమాఖ్య నాయకులు కొసర తాతారావు, ఏ.పీ ప్రైవేట్ ఎలక్ట్రీకల్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## గోవాడలో నేటి నుంచి జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ మూడవ రౌండ్ ప్రారంభం



చోడవరం: మండలంలోని గోవాడ హైస్కూల్ గ్రౌండ్‌లో జరుగుతున్న సంక్రాంతి 2020 కప్ జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ పోటీలలో భాగంగా నేటి నుంచి మూడవ రౌండ్ పోటీలు ప్రారంభిస్తున్నట్లు పెప్సీ క్రికెట్ సీనియర్స్, జూనియర్స్ కప్ నిర్వాహకులు తెలిపారు. జనవరి 6 నుంచి 17 వరకు మొదటి రౌండ్, 18 నుంచి 26 వరకు రెండవ రౌండ్ పూర్తి అయిందని, రెండవ రౌండ్‌లో విజయం సాధించిన 28 టీమ్‌లు 3వ రౌండ్‌లో తలపడతాయన్నారు. ఫిబ్రవరి 3 నుంచి 4వ రౌండ్ ప్రారంభమై, ఫైనల్స్ ఫిబ్రవరి 11న జరుగుతుందన్నారు.ఆర్గనైజర్లుగా కె.సంతోష్, పి.చిన్న, కొట్యాడ సంతోష్,గాతాడ రామకృష్ణ వ్యవహరిస్తున్నారు.

## వాలంటీర్లకు సెల్‌ఫోన్లు పంపిణీ

గొలుగొండ: పాతమల్లంపేట సచివాలయంలో వాలంటీర్లకు సెల్‌ఫోన్లను పాతమల్లంపేట మాజీ సర్పంచ్, వైసిపి మండల పార్టీ నాయకులు లెక్కల సత్యనారాయణ చేతుల మీదుగా సోమవారం అందజేశారు. పంచాయతీ కార్యదర్శి రమణ వీటి వినియోగంపై అవగాహన కల్పించారు. అనంతరం సత్యనారాయణ మాట్లాడుతూ సిబ్బంది వాలంటీర్లు పారదర్శకంగా పని చేయాలని సూచించారు. ప్రతి నెల 1వ తేదీన పింఛన్లను పూర్తి స్థాయిలో లబ్ధిదారులకు ఇవ్వాలని సూచించారు. ప్రభుత్వ ప్రవేశపెడుతున్నా పథకాలను ప్రజలకు చేరవేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, స్థానికులు పాల్గొన్నారు.

## ఆటోలో తరలిస్తున్న గంజాయి పట్టివేత



గొలుగొండ: గొలుగొండ మండలం జోగుంపేట నుంచి నాతవరం వైపు గంజాయిని తరలిస్తున్న ఏపి 31సి 9364 నెంబరు గల ఆటో పాగచెట్లపాలెం సమీపంలో ఆటో గోతిలో పడటంతో స్థానికులు దాన్ని గమనించి అందులో గంజాయి ఉన్నట్లు గుర్తించారు. దీంతో వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వడంతో పోలీసులు స్వాధీనం ఈ గంజాయిని స్వాదీనం చేసుకున్నారు. గొలుగొండ ఎస్సై మాట్లాడుతూ ఆటోలో ఉన్నవారు పరారయ్యారని, వారి కోసం గాలిస్తున్నట్లు తెలిపారు.

## వై.సి.పి. యువజన విభాగం ఆద్వర్యంలో బైక్ ర్యాలీ



భీమునిపట్నం: ఉత్తరాంధ్ర అభివృద్ధి కోసం విశాఖపట్నంను పరిపాలన రాజధానిగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రకటిస్తే ఉత్తరాంధ్ర టి.డి. పి.ద్రోహులు ఎం.ఎల్.ఎ. చంద్రబాబు నాయుడు అడ్డు పడుతున్న తీరుకు నిరసనగా శాసన మండలి పై జగనన్న అసెంబ్లీ లో తీసుకున్న నిర్ణయంపై అభినందనలు తెలుపుతూ మంత్రివర్యులు అవంతి శ్రీనివాస్ ఉత్తరాంధ్ర కోసం చేస్తున్న కృషి పట్ల జై. జై.లు పలుకుతూ భీమిలి పట్టణ యువజన విభాగం అధ్యక్షుడు బింగి హరి కిరణ్ రెడ్డి ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. తగరపువలస పుట్ బాల్ గ్రౌండ్ నుండి 500. బైక్ లతో మొదలయిన ర్యాలీని జిల్లా అధికార ప్రతినిధి ఎస్. కరుణాకర్ రెడ్డి నాయకులు జగ్గుపల్లి. ప్రసాద్, జీరు వెంకటరెడ్డిలు ప్రారంభించారు. తగరపువలస అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి తగరపువలస బైపాస్ లో నున్న వై.ఎస్. ఆర్.విగ్రహాలకు పూలమాలలు వేసి పురవీధుల్లో రాజధాని కోసం నినాదాలు చేస్తూ తిరిగి ఆంధ్రబ్యాంక్ మీదుగా చిల్లపేట ,బ్యాంక్ కాలనీ,చిన్నబజార్,చేరుకొని వై.ఎస్. ఆర్.విగ్రహానికి పూలమాల వేసి,భీమిలి జంక్షన్ లో వై.ఎస్. ఆర్.విగ్రహానికి నివాళులు అర్పించి క్యాంప్ కార్యాలయం కు చెరుకొని రాజధాని కోసం నినాదాలు చేస్తూ ర్యాలీ గంటస్తంభం మీదుగా బీచ్ కు వెళ్లి ప్లే కార్డు తో నినాదాలు చేశారు. ఉత్తరాంధ్రకు ద్రోహం చేస్తున్న ఎం.ఎల్.ఎ. లు వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యువజనవిభాగం నాయకులు గుండాసు.మధునాయుడు, సిల్లా.వంశీ రెడ్డి, రాష్ట్ర విద్యార్థి విభాగం కార్యదర్శి అర్.ప్రభాకర్ నాయుడు,కొంకి.వెంకటేష్, ఉప్పాడ.రాము, చిల్ల.రాము, తదితరులు పాల్గొన్నారు.

## అంకుపాలెంలో ఘనంగా దుర్గాదేవి అమ్మవారి తీర్థ మహోత్సవం

చోడవరం: మండలంలోని అంకుపాలెం గ్రామ ప్రజల ఆరాధ్య దైవం దుర్గాదేవి అమ్మవారి తీర్థ మహోత్సవం సోమవారం ఘనంగా జరిగింది. తీర్థం సందర్భంగా దుర్గాదేవి అమ్మవారిని ప్రత్యేక ఆభరణాలు, పూ మాలలతో అలంకరించి, పసుపు, కుంకుమలు, దూపదీప నైవేద్యాలతో ప్రత్యేక పూజలు చేశారు.

స్థానికులతో పాటు పరిసర గ్రామాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు తరలి వచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. అలాగే మధ్యాహ్నం తీర్థ మహోత్సవంలో భాగంగా ఎడ్లబండి, గుర్రం పరుగు పందాలు నిర్వహించి విజేతలకు నగదు బహుమతులు అందచేశారు.

ఉత్సాహంగా సాగుతున్న రాష్ట్రస్థాయి మహిళా

**కబడ్డీ పోటీలు:-**

దుర్గాదేవి అమ్మవారి తీర్థ మహోత్సవం పురస్కరించుకుని శనివారం నుంచి జరుగుతున్న రాష్ట్ర స్థాయి మహిళా కబడ్డీ, జిల్లా స్థాయి పురుషుల కబడ్డీ పోటీలు ఉత్సాహంగా హొరాహొరీగా సాగుతున్నాయి. కబడ్డీ పోటీలను స్థానిక తహసీల్దారు రవికుమార్, చోడవరం సి.ఐ, కరణం ఈశ్వరరావు ముఖ్యఅతిధులుగా పాల్గొని ప్రారంభించారు. మహిళా కబడ్డీ పోటీలలో వివిధ జిల్లాల నుంచి పాల్గొనగా, పురుషుల కబడ్డీ పోటీలకు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి క్రీడాకారులు పాల్గొన్నారు. నాక్ అవుట్ పద్ధతిలో హొరాహొరీగా కబడ్డీ పోటీలు సాగుతున్నాయి. తుది ఫలితాలు తేల నున్నాయి.

## 30 నుంచి శ్రీ గీతాభవన్‌లో కోటి కుంకుమార్చన పూజలు

విశాఖపట్నం: వన్‌టౌన్ రాజప్పనాయుడు వీధిలో గల శ్రీ గీతా భవనంలో శ్రీ గీతా ప్రచార సమితి కమిటీ వారి ఆధ్వర్యంలో విశాఖ శ్రీ శారదా పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ స్వరూపానందేంద్ర సరస్వతీ మహాస్వామి వారి మంగళాశాసనములతో ఈ నెల 30వ తేదీ నుండి వచ్చే నెల 9వ తేదీ వరకు ప్రతిరోజు ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం ఒంటి గంటవరకు సాయంత్రం 5 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు వైదిక సాంప్రదాయ రీతిలో శ్రీ గీతాభవన్‌లో వేంచేసియున్న శ్రీశ్రీశ్రీ లలితా పరాభట్టారికా అమ్మవారి సన్నిధిలో సామూహికంగా కోటి కుంకుమార్చన పూజలు నిర్వహించబడతాయని సంస్థ గౌరవాధ్యక్షులు వై.కృష్ణమూర్తి, అధ్యక్షులు సిహెచ్.విశ్వేశ్వరరావు తెలియజేస్తున్నారు. బ్రహ్మశ్రీ వేదుల సుబ్రహ్మణ్యశాస్త్రి, బ్రహ్మశ్రీ ఎం.వేంకటేశ్వర ఘనాపాటి, బ్రహ్మశ్రీ అక్కాజ్యోషుల రమేష్ శర్మగార్ల సారథ్యంలో వైదిక ఆగమ సాంప్రదాయంలో గోపూజ, గణపతి పూజ, పుణ్యాహవచన పరిషత్ ప్రాయశ్చిత్తం, చండీ హోమం, కోటి కుంకుమార్చన అత్యంత వైభవంగా నిర్వహించతలపెట్టినాము. కుంకుమార్చనలతో పాటు ప్రతిరోజు సాయంత్రం ఆంధ్ర రాష్ట్రంలో ప్రఖ్యాతి చెందిన వివిధ పండితులచే అమ్మవారిపైన కుంకుమార్చనల యొక్క ప్రాముఖ్యతపై ప్రవచనములు జరుగుతాయి. ప్రతిరోజు నిర్వహించే కోటి కుంకుమార్చనలో మహిళలు, భక్తులు యావన్మంది పాల్గొని తీర్థ ప్రసాదములను స్వీకరించి అమ్మవారి పరిపూర్ణ కటాక్షమును పొందమని కోరుచున్నాము.

# స్కిల్ కనెక్ట్ డ్రైవ్‌కు విశేష స్పందన




నర్సీపట్నం: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఉద్యోగ కల్పనలో భాగంగా నర్సీపట్నం ఏబిఎం డిగ్రీ కళాశాలలో సోమవారం జరిగిన స్కిల్ కనెక్ట్ డ్రైవ్‌కు విశేష స్పందన వచ్చింది.

ఈ డ్రైవ్‌కు హెట్రో కంపెనీ ప్రతినిధి గణేష్‌పట్నాయక్ హాజరై 133 నిరుద్యోగ యువతకు ఇంటర్వ్యూలు జరపగా 34 అభ్యర్థులు ఎంపికయ్యారు. అలాగే నలుగురు అభ్యర్థులు షార్ట్ లిస్ట్ అయినట్లుగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ జిల్లా అధికారి చాముండేశ్వరరావు తెలిపారు. ఈ స్కిల్ కనెక్ట్ డ్రైవ్స్‌ను నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. జిల్లాలో భవిష్యత్‌లో జరిగే ఈ స్కిల్ కనెక్ట్ డ్రైవ్స్ లేదా జాబ్‌మేళా సమాచారంకొరకు ఞఞఞ.ఖజూంం౧ఎ.అఅ వెబ్‌సైట్‌ను సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ ప్లేస్‌మెంట్ ఎగ్జిక్యూటివ్ రమేష్‌నాయుడు, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఎ.గిరిబాబు, ఏరియా స్కిల్ ఆఫీసర్ శ్రీనివాస్, నిరుద్యోగ యువత పాల్గొన్నారు.

## జనవరి 31 నుంచి ఫిబ్రవరి 01 వరకు అఖిల భారత ప్రభుత్వరంగ బ్యాంకుల సమ్మె

విశాఖపట్నం: ప్రభుత్వరంగ బ్యాంకుల పట్ల కేంద్ర ప్రభుత్వ మరియు ఐ.బి.ఏ (అఖిల భారత బ్యాంకుల సమైఖ్య వైఖరిని నిరసిస్తూ జరుగుతున్న అఖిల భారత సమ్మె కార్యక్రమం నేపధ్యంలో భాగంగా సోమవారం నగరంలో ఆంద్రా బ్యాంక్, సీతమ్మధార ప్రాంగణంలో నగరానికి చెందిన అన్ని ప్రభుత్వరంగ బ్యాంకుల సిబ్బంది హాజరైనారు. ఈ సందర్భంగా యునైటెడ్ ఫోరమ్ ఆఫ్ బ్యాంక్ యూనియన్ (యు.ఎఫ్.బి.వి.) విశాఖపట్నం కన్వీనర్ శ్రీ సి.డి.బి. సుందర్ గారు మాట్లాడుతూ 9 కార్మిక సంఘాల ప్రతినిధులు మరియు అన్ని బ్యాంకుల సిబ్బంది సుమారు 300 మంది పాల్గొన్నట్లు తెలియజేసారు. సుదీర్ఘంగా ఆలస్యమౌతున్న వేతన సవరణ మరియు ఇతర సంబంధిత సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని కోరుతూ ఈ నిరసన తెలియజేస్తున్నామని పేర్కొన్నారు.

## శ్రీ కల్కిమానవసేవాసమితి ఆధ్వర్యంలో కాలువలపై పలకలు ఏర్పాటు



పరవాడ:పరవాడ గ్రామంలో సంతబయలు నుండి కరంటు ఆఫీసు సమీపం వరకు మరియు ప్రాధమిక పాఠశాల వీధుల్లో శ్రీ కల్కి మానవ సేవా సమితి మరియు ప్రజలు సహకారంతో గ్రామ పెద్దలు పయిల పోతినాయుడు(పెద్దింటి) ఆధ్వర్యంలో కాలువల పై 50 సిమెంట్ పలకలును సోమవారము ఏర్పాటు చేసారు. అనంతరము పైలపోతినాయుడు మాట్లడుతూ శ్రీకల్కిమానవసేవాసమితి అధ్వర్యంలో సేవాకార్యక్రమాలుకు సహకరించిన గ్రామ ప్రజలు మరియు దాతలుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసారు.ఇటువంటి సేవాకార్యక్రమాలు చేపట్టునందుకుగానూ పలువురు ప్రశంశలజల్లు కురిపించారు.

ఈ కార్యక్రమంలో గ్రావీజ చైర్మన్ మరియు అగ్రిగోల్డ్ బాధితుల బాసట కమిటీ కన్వీనర్ పయిల హరీష్ , గండి ఈశ్వరరావు, లాలం సన్యాసిరావు,పోతల చిన్ని, వద్రి చంద్రశేఖర్, బండారు వెంకటరమణ, పయిల కనకారావు,పయిల రమణ,గెడ్డం నాయుడు,చిరికి క్రిష్ణా రావు ,గండి గణేష్, పయిల సరోజిని, లాలం లక్ష్మి మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఘనంగా ఎలక్ట్రీషియన్స్ డే




అమలాపురం : అమలాపురం పట్టణంలో సోమవారం ఎలక్ట్రీషియన్స్ డే పురస్కరించుకుని ఈదరపల్లి యూనియన్ కార్యాలయం వద్ద ఎలక్ట్రీషియన్స్ పతాకాన్ని పట్టణ ఏఈ సిహెచ్.రాజేంద్ర పతాకాన్ని ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పగలు సూర్యుని వల్ల, రాత్రి విద్యుత్ వలన వెలుగులు వస్తాయని అన్నారు. దీనికి ఆద్యులు విద్యుత్ బల్బును కనిపెట్టి థామస్‌ఆల్వా ఎడిషన్ అని అన్నారు. ఆయన విద్యుత్ బల్బును కనిపెట్టిన రోజునే ఎలక్ట్రీషయన్స్ డేగా జరుపుకోవడం జరుగుతుందన్నారు. అనంతరం ఈదరపల్లిలోని యూనియన్ కార్యాలయం నుండి గడియార స్తంభం సెంటర్, మెయిన్‌రోడ్డు మీదుగా పలు ప్రాంతాల్లో భారీ బైకు ర్యాలీ నిర్వహించారు. సీనియర్ ఎలక్ట్రీషియన్ దొమ్మేటి ఆదినారాయణ అధ్యక్షత కార్యక్రమంలో అధ్యక్షుడు దొంగ భాస్కరరావు, ప్రధాన కార్యదర్శి రమణాతి వెంకటరమణ, కోశాధికారి కొప్పిశెట్టి వనమయ్య, ఉపాధ్యక్షులు నిమ్మకాయల రెడ్డినాయుడు, దొమ్మేటి స్వామి, సహాయ కార్యదర్శులు తొత్తరమూడి శ్రీనివాసరావు, కొప్పుల గంగాధరం, మట్టపర్తి సత్తిబాబుతో యూనియన్ మాజీ నాయకులు, సభ్యులు పాల్గొన్నారు.

# నీరుగారుతున్న పేదవాడి ఇళ్ళు

## గృహనిర్మాణశాఖలో అధికారులకే సమాచారం కొరత!

కాట్రేనికోన : కాట్రేనికోన మండలంలో పేదవారు ఇళ్ళుకట్టుకునే మాటేలేదు.ఎవరైనా ఇళు ్ళనిర్మించుకునేందుకు కాట్రేనికోన హౌసింగ్ కార్యాలయానికి వెళితే వారికితగిన సమాదానమే లభించడంలేదు.మండలవ్యాప్తంగా గతంలో పేదవారికిఇళ్ళుమంజూరు అయ్యాయి.అయితే ఆనాడు ఎన్నికల కోడ్ మరియి ఇతరకారనాలవల్ల ఇల్లు కట్టలేకపోయారు.

ఇప్పుడు ఇల్లు కట్టాలని అనుకున్నప్పటికీ ఇప్పటికే నిర్మించిన ఇల్లులపై బిల్లులు మంజూరుకావడంలేదని అధికారులు చెబుతున్నారు.గతంలో ఒక రూపాయి మంజూరు అవితే వారికి గతంలో అయినటువంటి ఇల్లుమంజూరు ఉంటుందని ఒక రూపాయి బ్యాంకు ఖాతాల పడకపోతే వారికి మంజూరుఅయినటువంటి ఇల్లు మంజూరు రద్దు అవుతుందని అధికారులు చెబుతున్నారు.ఈ విధంగా ప్రజలు గజిబిజి అవుతున్నారు.ఇప్పుడు ఇల్లు కట్టాలా?వద్దా?అన్న సందేహం పేదప్రజల్లో మొదలైంది.అప్పచేసి మంజూరుఅయినటువంటి ఋణంపై ఇల్లు కడితే బిల్లు వస్తుందా?రాదా?అన్నసందేహంప్రజల్లోఉంది ఒక రూపాయి మంజూరుపైక్లేరిటీయేలేదన్న ప్రజలు ఇల్లుకట్టగలరాఅన్నది ప్రశ్నార్థకంగా మారింది. ఇప్పటికే పేదవారు ఉండేటటువంటి ఇల్లు వర్షంవస్తే చాలాఇబ్బందికరంగా ఉటున్నాయి. ఇప్పటివరకూ గృహనిర్మాణశాఖకు సంబందించిన విషయంలో ప్రజలు తికమకగా ఉన్నారు.దీనిపై అధికారులు తగినవివరణ ప్రజలకు ఇవ్వాలని పలువురు కోరుకుంటున్నారు.

## వ్యాయామ కళాశాలలో విజయం సాధించిన వారికి అభినందనలు




అమలాపురం: అమలాపురం కుడుపూడి గోపాల్ కృష్ణ గోఖలే మెమోరియల్ వ్యాయామ కళాశాలకు చెందిన పవర్ లిఫ్టర్స్ రాజమండ్రిలో జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆవల సత్యనారాయణ మెమోరియల్ మాష్టార్స్ బెంచ్ ప్రెస్ ఛాంపియన్ షిప్ కాంపిటేషన్‌లో విజయం సాధించిన వారికి వ్యాయామ కళాశాల వ్యవస్థాపక అధ్యక్షులు కుడుపూడి సూర్యనారాయణరావు అభినందనలు తెలియజేశారు. 73 కెజీల విభాగంలో విత్తనాల శివశంకర ప్రసాద్ ప్రథమ స్థానం, 83 కెజీల విభాగంలో చీకురుమెల్లి కిరణ్‌కుమార్ ద్వితీయ స్థానం, 93 కెజీల విభాగంలో జిఎస్ఎన్.మూర్తి(సామర్లకోట క్రైం హెడ్‌కానిస్టేబుల్) ప్రథమ స్థానం సాధించడం పట్ల వారికి అభినందనలు తెలియజేసి, సన్మానించారు. అభినందించిన వారిలో కుడుపూడి త్రినాధరావు, మహ్మద్ కాజా బాబు, గోదాశి గంగరాజు, కెఎల్.ప్రసాద్‌రెడ్డి, చప్పిడి శోభన్‌బాబు, ముంగర ప్రసాద్, అడపా రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## హొనారి డాక్టరేట్ స్వీకరించిన గొర్లె శ్రీనివాస నాయుడు




విశాఖపట్నం: గత 18 సంవత్సరాలు గా సోషల్ వర్కర్ గా, బిసి సంఘం ప్రధాన కార్యదర్శి గా మరియు ఆంధ్రప్రదేశ్ మెంబెర్ కాన్సులేటివ్ కమిటీ ఫుడ్ కార్పొరేషన్ ఇండియా, వినియోగదారుల హక్కులు సంస్థ ద్వారా పలు సంఘ సేవ కార్యక్రమాలు చేస్తూ మరియు బడుగు బలహీన వర్గాల ఉన్నతి కోసం హర్నిశలు శ్రామిస్తు పలు సంఘ సేవ మరియు మరియు రక్తదాన కార్యక్రమాలు చేస్తున్న సేవలకు గ్లోబల్ యూనివర్సిటీ వారు డాక్టరేట్ గా గుర్తింపు.

గొర్లె శ్రీనివాస నాయుడు మాట్లాడుతూ పలు సేవ కార్యక్రమాలు గుర్తించి నాకు గ్లోబల్ ట్రంప్ విర్టువల్ యూనివర్సిటీ రిజిస్టర్ విత్ నీతి ఆయోగ్ గవర్నమెంట్ ఆ ఇండియా వారి సహకారం రాహు యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ సంజీవ్ బన్సల్ మరియు రిజిస్టర్ గారు నా సేవలు కు గుర్తింపు గా హనరీ డాక్టరేట్ ను ఊటీ లో గలా రాయల్ పెలాస్ హొటల్ ఇవ్వటం చాలా ఆనందంగా ఉన్నదని అని అన్నారు. నేను సమాజంలో బాధ్యత యుతంగా సమాజ సేవ ద్వారా మరిన్ని కార్యక్రమాలు చేసి ఆదర్శంగా ఉంటానని అన్నారు .



జికె ఫౌండేషన్ ఆధ్వర్యంలో 27వ వార్డ్ మాజీ కార్పొరేటర్ సాయి పూజా ఫౌండేషన్ చైర్మన్ వాన పల్లి రవికుమార్,జాతీయ బ్యాట్ మింటొన్ క్రీడాకరిణి ఉష, జికె ఫౌండేషన్ చైర్మన్ గోపాల క ృష్ణ,రాజు,తారకేశ్,ప్రకాష్,సతీష్,జికె సంస్థ సభ్యులు, విద్యార్థులు పాల్గొన్నారు..

## నేడు దుర్గాలమ్మ ఆలయం వేలంపాట

విశాఖపట్నం: పూర్ణామార్కెట్‌లో గల శ్రీ దుర్గాలమ్మ ఆలయంలో ఈనెల 28న ఉదయం 10 గంటకు టెండర్ కమ్ బహిరంగ వేలం పాటలు నిర్వహిస్తున్నట్లు ఆలయ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ భానురాజు అన్నారు. అమ్మవారి దేవస్దానం ప్రాంగణంలో భక్తుల పాదరక్షలు భద్రపరుచు హక్కు కోసం రూ.20వేలు ప్రధమ ధరావత్తు చెల్లించాలి.

ఫిబ్రవరి 1, 2020 నుండి 31 జనవరి 2021 వరకు పాటదారునికి ఈ హక్కులు లభిస్తాయి. వేలంపాటలో పాల్గొనేవారు ఏదైనా జాతీయ బ్యాంకు నుండి ఈఓ శ్రీ దుర్గాలమ్మ అమ్మవారి దేవస్థానం వేలం పాట విశాఖపట్నం పేరిట డిడి సమ ర్పించాలి. పాట ముగిసిన వెంటనే 50శాతం సొమ్ము చెల్లించాలని, పాటదారుడు ప్రభుత్వం గుర్తింపు పొందిన గుర్తింపుకార్డు తీసుకురావాలని దేవాదాయశాఖ అధికారుల సమక్షంలో పాట నిర్వహిస్తున్నట్లు ఆలయ ఈఓ భానురాజు అన్నారు.

## అన్నసమారాధనను ప్రారంభించిన ఎస్‌ఐ



అనకాపల్లి: కశింకోట మండలం చింతలపాలెం జైతుని నర్సింగబిల్లి గ్రామాల్లో షిరిడీ సాయిబాబా తీర్ద మహోత్సవం ఉత్సవ కమిటీ చైర్మన్ కొట్టే రాము ఆద్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కశింకోట ఎస్ ఐ హిమగిరి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయానికి విచ్చేసిన వీరికి ఉత్సవ కమిటీ చైర్మన్ స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన చేతులు మీదుగా అన్నసమారాధన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మజ్జి ప్రసాదరావు, కోనా వీరవెంకటసత్యనారాయణ, మాజీ సర్పంచ్ కాపుశెట్టి అప్పారావు, కోనా నాగేశ్వరారవు, జెర్రిపోతుల నూకునాయుడు, అద్దంకి సతీష్, శ్రీను, మజ్జిసురేష్, రమణ, బుదిరెడ్డి చిట్టిబాబు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎం.వి.రాజశేఖర్‌కు ఘన సత్కారం

విశాఖపట్నం: విశాఖ మహానగరంలో గల ఆలయాలకు మరియు ఆధ్యాత్మిక సంస్థలకు, ధార్మిక సంస్థలకు, స్వచ్ఛంధ సంస్థలకు, సాంస్కృతిక సంస్థలకు గత 27 సంవత్సరాలుగా నిస్వార్థమైన సేవలందిస్తూ అందరి మన్ననలను పొందుతున్న అన్నమయ్య గీతాంజలి ప్రధాన కార్యదర్శి ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎం.వి. రాజశేఖర్‌ను సెంచూరియన్ విశ్వవిద్యాలయం వారు 71వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా సెంచూరియన్ విశ్వవిద్యాలయ ప్రాంగణంలో గల సమావేశ మందిరంలో వారి సేవలను ప్రశంసించి ఘనంగా సత్కరించారు.

సెంచూరియన్ విశ్వ విద్యాలయం ఉప కులపతి ఆచార్య జి.ఎస్.ఎన్.రాజు దుశ్శాలువాతో సత్కరించి ప్రశంసా పత్రాన్ని అందజేశారు.

ఈసందర్భంగా సెంచూరియన్ విశ్వవిద్యాలయం ఉప కులపతి ఆచార్య జి.ఎస్.ఎన్.రాజు, ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎం.వి.రాజశేఖర్ సమాజానికి చేసిన నిస్వార్థ సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో సెంచూరియన్ విశ్వవిద్యాలయం సి.ఇ.ఓ. వినీత్ చత్వాల్, రిజిస్ట్రారు డా॥ పి. పల్లవి, మేనేజ్‌మెంట్ రెప్రజెంటేటివ్ ఎ.ఆర్.కె.రాజు, కెప్టెన్ డి.వి.ఆర్.రెడ్డి, విద్యార్థినీవిద్యార్థులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## 40వ ఆర్యవైశ్య వధూవరుల పరిచయ వేదిక




విశాఖపట్నం: ఆర్యవైశ్య యువజన సంఘం, విశాఖపట్టణం వారి ఆధ్వర్యంలో లి40వ వైశ్య వధూవరుల పరిచయ మహాసభ మార్చి నెల 15వ తేదినలి విశాఖనగరంలో "కళాభారతి" . ఆడిటోరియం, మద్దిలపాలెం నందు నిర్వహిస్తు న్నట్లు సంఘం అధ్యక్షులు గ్రంధి రామక ృష్ణారావు మరియు కార్యదర్శి కంచర్ల జగదీశ్ తెలిపారు. వధూవరుల పరిచయ సభ కి సంబంధించిన కరపత్రములు, గోడపత్రిక సోమవారం సంఘ కార్యాలయం వాసవి భవన్ లో విడుదలజేశిన అనంతరం మాట్లాడుతూ దేశంలో ఏ ప్రాంతంలో నివసిస్తున్న వారైన ఆర్యవైశు ్యలందరూ తమ కుటుంబాల్లో పెండ్లి కావలసిన యువతీ యువకుల వివరాలను ముందుగా నామమాత్రపు రుసుము విశాఖనగరంలో వన్ టౌన్ పోలీస్ స్టేషన్ ప్రక్కన గల సంఘం కార్యాలయం "వాసవి భవన్" లో నామమాత్రపు రుశుం చెల్లించి రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. అభ్యర్థుల వివరాలతో పాటు అభ్యర్ది ఫోటో కూడా ఇవ్వవలసి వుంటుందని అన్నారు. స్థలాభావం వల్ల పరిమిత సంఖ్యలో రిజిస్ట్రేషన్లు స్వీకరింపబడతాయన్నారు.

గత 39 సంవత్సరాల నుండి లాభాపేక్ష లేకుండా ప్రతీ సంవత్సరం తమ సంఘ ఇటువంటి కార్యక్రమం నిర్వహిస్తుందని, ఈ పరిచయ వేదికలో రాష్ట్రం నుండే కాకుండా ఇతర రాష్ట్రాలనుండి మరియు విదేశాలలో స్థిరపడిన ఆర్యవైశ్యులు కూడా పాల్గొనే అవకాశం వుందని, ఈ సంవత్సరం సుమారు 300 మంది కాబోయే వధూవరులు తమ తల్లి దండ్రులతో ఈ కార్యక్రమంలో పాల్గొని తమ జీవితభాస్వామిని ఎంచుకోనేతందుకు ఏర్పాటు చేసినట్లు లివధూవరుల పరిచయ మహాసభ చైర్మెన్ శ్రీ కె. వి. గుప్తలి తెలిపారు. వధూవరులకు సంబందించి ఫోటో మరియు వివరాలతో కూడిన సావనీర్ విడుదల జేయునున్నట్లు తెలిపారు.

మరిన్ని వివరాలకు సంఘం ఆఫీసు వద్ద స్వయంగా గాని లిచరవాణి నెంబర్ 9246800766 లేదా 9848608185 లో సంప్రదించాలని తెలిపారు.

## రహదారులకు మరమ్మతులు చెయ్యండి



అనకాపల్లి: ఎంతో అద్వాన్నంగా తయారైన అనకాపల్లి-చోడవరం రోడ్డు, అనకాపల్లి-కూంద్రం రోడ్డులను మరమ్మత్తులు చేయరా అని పంచాయతీ రాజ్, ఆర్ & బి అధికారులను సర్వేజన ఐఖ్య వేదిక వ్యవస్థాపకులు కొరిబిల్లి పరి ప్రశ్నించారు. వెంటనే అధికారులు స్పందించి రోడ్డుమరమ్మతులు చేప్పట్టాలని కోరారు. జిల్లా ఖనిజ అభివ ృద్ధి సంస్థ నుండి అనకాపల్లి మండలానికి ప్రతి సంవత్సరం కోట్లాది రూపాయలు వస్తున్నా, కనీసం మరమ్మత్తులు కూడా చేయకపోవడం దారుణం అని అన్నారు.ఈ రోడ్ల పై ప్రతి రోజు వేలాది వాహనాలు, ప్రజలు రాకపోకలు సాగిస్తారని, ఐనా అధికారులు చోద్యం చూస్తున్నారని అన్నారు.

## హెట్రోడ్రగ్స్ క్యాంపస్ ప్లేస్‌మెంట్స్‌లో ఉద్యోగాలు సాధించిన ఆదిత్య విద్యార్థులు



కాకినాడ: స్థానిక ఆదిత్య డిగ్రీ మరియు పీ.జి కళాశాలల విద్యార్థులు హెట్రోడ్రగ్స్ సంస్థ నిర్వహించిన క్యాంపస్ ఇంటర్వ్యూలలో చక్కని ప్రతిభ కనబరచి 61 మంది ఉద్యోగాలు సాధించినట్లు ఆదిత్య డిగ్రీ మరియు పీ.జి కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డా॥ బి.ఇ.వి.ఎల్.నాయుడు తెలియజేశారు.

## శాసన మండలి రద్దు ఉన్మాద చర్య

**-రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి, గాజువాక మాజీ ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు**



గాజువాక: శాసనమండలిలో వికేంద్రీకరణ బిల్లు సెలెక్ట్ కమిటీకి పంపించినందుకు జీర్ణించుకోలేక ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి మండలిని రద్దు చేసి తన ఉన్మాది తత్వాన్ని మరోసారి ప్రజల ముందు పెట్టారని రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి గాజువాక మాజీ ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు ధ్వజమెత్తారు. సోమవారం గాజువాక తెదేపా పార్టీ కార్యాల యంలో నిర్వహించిన తెదేపా ముఖ్యనాయకుల సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి రాజశేఖర్రెడ్డి వారసుడిగా ఉంటూ తన తండ్రి తీసుకొచ్చిన మండలిని రద్దు చేసి తన తండ్రి ఆత్మ కు తీరని ద్రోహం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో భిన్నాభిప్రాయాలు సహజమే అని చర్చల ద్వారా ప్రజాభిప్రాయాన్ని ఏకీభవించి ప్రభుత్వం ప్రజారంజకమైన పరిపాలన అందించాలన్నారు. మండలి చైర్మన్ మైనార్టీ కి చెందిన మహమ్మద్ షరీఫ్ పై దుర్భాషలాడిన తన మంత్రుల ద్వారా క్షమాపణ చెప్పించకుండా ఏకంగా శాసనమండలి రద్దుచేస్తూ చర్యలు తీసుకోవడం మరో తుగ్లక్ని గుర్తు చేసుకోవడం అన్నారు. బలహీన వర్గాలకు చెందిన మండలి ప్రతిపక్ష నాయకుడు యనమల రామకృష్ణుడు పై అనుచితమైన వ్యాఖ్యలు చేస్తున్న వైఎస్ఆర్సిపి పార్టీ తమ తీరు మార్చుకోవాలని కోరారు. ఎన్నికైన నెలలోనే ప్రజా వేదిక కూల్చడం తో ప్రారంభమైన వైయస్ జగన్మోహన్ రెడ్డి అన్న క్యాంటీన్లు అమరావతి తో తారా స్థాయికి చేరుకుందని ఇప్పటికైనా వైకాపా నాయకులు ఆత్మపరిశీలన చేసుకోకపోతే భవిష్యత్తులో శాసనసభ రద్దయ్యే పరిస్థితి నెలకొనే అవకాశం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు పల్లా శ్రీనివాసరావు గంధం శ్రీనివాసరావు, వార్డు అధ్యక్షులు చెట్టు గోపి, గోవాడ వాసు, మొహమ్మద్ ముర్తజా, నక్క సింహాచలం ,పెంటి రాజు,చల్లపల్లి సన్యాసిరావు,సనపల సన్యాసిరావు, వెంకటేష్ కిషోర్, పెంటకోట శివ,రొంగలి సతీష్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మరిడిమాంబ అమ్మవారి విగ్రహ ప్రతిష్ట



అనకాపల్లి: ఘనంగా శ్రీ మరిడీమాంబ అమ్మవారి ఆలయం "పున:నిర్మాణం, "విగ్రహ ప్రతిష్ఠ. యువతలో ఆధ్యాత్మికత సేవా భావం పెంపొందాలి అని జై అనకాపల్లి సేన అధ్యక్షుడు కొణతాల సీతారాం అన్నారు. మండలంలోని తుమ్మపాల గ్రామం గవరపేట వీధిలోని సోమవారం శ్రీ మరిడిమాంబ అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠ ఆలయ పుణ:నిర్మాణ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జై అనకాపల్లి సేన అధ్యక్షుడు కొణతాల సీతా రాం హాజరయ్యారు. ఆయనకు . ఆలయ కమిటీ సభ్యులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆలయంలో అమ్మవారికి సీతారాం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నిర్వహించిన అన్న సమా రా ధాన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేవతల సేవా భావం పెంపొందాలి అని అలాగే ఆధ్యాత్మిక కూడా కలిగి ఉండాలని అప్పుడే సమాజం మంచి మార్గంలో నడిచే అవకాశాలు ఉంటాయన్నారు. ఆలయ కమిటీ సభ్యులు కొణతాల శ్రీనివాసరావు, చదరం నాగేశ్వరరావు మాట్లాడుతూ అడిగిన వెంటనే లేదనుకుంటా ఆలయ నిర్మాణానికి తన వంతు సహాయం గా మూడు లక్షల రూపాయలు విరాళంగా అందించినందుకు తుమ్మ పాల గ్రామం తరుపున సీతారాం కు ప్రత్యేకంగా క ృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉ త్తాడ రామ రాజు, దాడి బుజ్జి, శ్రీను, ఆలయ కమిటీ సభ్యులు, పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.

# ఉత్తరాంధ్ర ద్రోహి చంద్రబాబు



విశాఖపట్నం : టీడీపీ నేతలంతా ఉత్తరాంధ్ర ద్రోహులు అంటూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి మరియు గ్రేటర్ విశాఖ యువజన అధ్యక్షులు కొండా రాజీవ్ గాంధీ ఆధ్వర్యంలో ఉదయం అంబేద్కర్ విగ్రహం కూడలి నుండి జీవీఎంసీ గాంధీ విగ్రహం వరకు నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నగర అధ్యక్షులు వంశీకృష్ణ శ్రీనివాస్ హాజరై రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ కి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు అందరూ కలిసి పూల దండలు వేసి నివాళులర్పించి అనంతరం వినతి పత్రం సమర్పించారు. అనంతరం భారీ ఎత్తున నిరసన ర్యాలీని అక్కడి నుంచి ప్రారంభించారు చంద్రబాబు నాయుడు మరియు ఉత్తరాంధ్ర టీడీపీ నేతల చిత్రపటాల తో తయారు చేసినటువంటి పెద్ద దిష్టిబొమ్మకు చెప్పులదండ వేసి పాడికట్టి చావు డబ్బులతో శవయాత్ర ప్రారంభించారు. టీడీపీ నేతలంతా ఉత్తరాంధ్ర ద్రోహి అంటూ నినాదాలు మిన్నంటాయి టిడిపి ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు రాజీనామాలు చేయాలంటూ నినదించారు ఈ ర్యాలీ జీవీఎంసీ గాంధీ విగ్రహం వరకు సాగింది, టిడిపి పార్టీ నేతలు యొక్క దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా కొండా రాజీవ్ గాంధీ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నవతరం యువనేత వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆంధ్ర ప్రదేశ్ సర్వతోముఖాభివృద్ధి కొరకై అభివృద్ధి వికేంద్రీకరణ బిల్లును శాసనసభలో తెచ్చి దాన్ని ఆమోదించి శాసనమండలికి పంపితే చంద్రబాబునాయుడు కుట్రలతో శాసనమండలిలో అప్రజాస్వామికంగా అన్ని బిల్లును అడ్డుకుంటు ఉత్తరాంధ్ర అభివృద్ధికి గొడ్డలిపెట్టులా మారారని కాబట్టి జగన్మోహన్ రెడ్డి వెంటనే శాసనమండలిని రద్దు చేయాలని రాజీవ్ గాంధీ కోరారు.ఉత్తరాంధ్ర ప్రాంతంలో ఇంకా తెలుగుదేశం పార్టీ భూస్థాపితం అయిందని దానికి ప్రతీకగానే ఈరోజు తెలుగుదేశం పార్టీకి వారి నేతలకు ఈ శవయాత్ర నిర్వహించారు చరిత్రపుటల్లో కచ్చితంగా ఉత్తరాంధ్ర ద్రోహులుగా చంద్రబాబు వల్ల పార్టీ నేతలు మిగిలిపోవడం ఖాయమని కొండారాజీవ్ గాంధీ విమర్శించారు. ఈ కార్యక్రమంలో గాజువాక యువనాయకులు దేవన్ రెడ్డి, పార్లమెంట్ వర్కింగ్ ప్రెసిడెంట్ బెహరా భాస్కరరావు, యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జోసెఫ్ చిన్ని, పెందుర్తి నియోజకవర్గం యువజన అధ్యక్షుడు వినోద్, దక్షిణ నియోజకవర్గం అధ్యక్షులు కనకాల ఈశ్వర్, పార్లమెంట్ సేవాదళ్ ప్రెసిడెంట్ యువ శ్రీ, నగర సేవాదళ్ అధ్యక్షులు వాసు, మైనారిటీ నగర అధ్యక్షులు మహమ్మద్ షరీఫ్, విద్యార్థి విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జిలకర నాగేంద్ర, రాష్ట్ర కార్యదర్శి ఉమ, భాగం ప్రధాన కార్యదర్శులు చక్కర శేఖర్, అంబటి శైలేష్, వార్డు

## ఉత్తరాంధ్ర టీడీపీ నేతలందరికీ శవయాత్ర చేసిన వైసీపీ యువజన విభాగం

## శాసన మండలి రద్దు చేయాలని డిమాండ్ చేసిన కొండా రాజీవ్ గాంధీ




యువజన అధ్యక్షులు రమణారెడ్డి, బుజ్జి, మహిళా విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీదేవి వర్మ విద్యార్థి విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జిలకర నాగేంద్ర, రాష్ట్ర కార్యదర్శి ఉమ, ప్రధాన కార్యదర్శులు చక్కర శేఖర్, అంబటి శైలేష్, వార్డు యువజన అధ్యక్షులు రమణారెడ్డి, బుజ్జి, మహిళా విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీదేవి వర్మ

విద్యార్థి విభాగం పార్లమెంట్ ప్రెసిడెంట్ కాంతారావు రాష్ట్ర విద్యార్థి విభాగం కార్యదర్శి జోగారావు యూనివర్సిటీ అధ్యక్షుడు మోహన్ బాబు,సూర్యకుమార్, రవి కుమార్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# ఆన్‌లైన్ విద్యా విధానం సంప్రదాయ విద్యకు సవాలు

## గీతం వైస్ ఛాన్సలర్ కె.శివరామకృష్ణ



సాగర్‌నగర్ సమాచార సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకుంటు ప్రపంచ వ్యాప్తంగా వర్చువల్ విశ్వవిద్యాలయాలు ఆన్‌లైన్ కోర్సులను అందిస్తూండటం సంప్రదాయ విద్యను అందిస్తున్న విశ్వవిద్యాయాలకు సవాలుగా మారుతున్నాయని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం వైస్-ఛాన్సలర్ ప్రొఫెసర్ కె.శివరామకృష్ణ పేర్కొన్నారు. భారత ప్రభుత్వ మానవ వనరుల అభివృద్ధి మంత్రిత్వ శాఖకు అనుబంధంగా గల నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఎడ్యూకేషనల్ ప్లానింగ్ అండ్ ఎడ్మినిస్ట్రేషన్ ఆధ్వర్యంలో గీతం అద్యాపకులకు నిర్వహిస్తున్న ఐసిటి ఆధారిత కార్యశాలను సోమవారం వైస్ ఛాన్సలర్ ప్రారంభించారు. విద్యా రంగంలో ఆన్‌లైన్ కోర్సుల ద్వారా తరగతి గదితో సంబంధం లేకుండా విద్యను అందించడం సరికొత్త విప్లవం ఆయన పేర్కొన్నారు. యు.జి.సి మరియు ఏఐసిటిఇ వంటి సంస్థలు సహితం స్వయం ప్రాజెక్టు ద్వారా ఆన్‌లైన్ విధానంలో కోర్సులు నిర్వహిస్తు విద్యార్థులకు చేరువ కావడానికి ప్రయత్నిస్తున్నాయన్నారు.ఈ నేపద్యంలో విశ్వవిద్యాలయాలలోని అద్యాపకులు నిరంతర సాధన, కొత్త అంశాలపై అవగాహన పెంచుకోవడం ద్వారా తరగతి గదిలో విద్యార్థులను అకట్టుకునే ప్రయత్నం చేయాలన్నారు. దీనికి సంబందించి వచ్చే ఏడాది నుంచి గీతంలో అద్యాపకుల కోసం నిరంతర విద్యా విభాగం ఏర్పాటు చేయనున్నట్లు వైస్ ఛాన్సలర్ ప్రకటించారు.

కార్యక్రమంలో నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఎడ్యుకేషనల్ ప్లానింగ్ అండ్ ఎడ్మినిస్ట్రేషన్ ఐసిటి ప్రాజెక్టు మేనేజ్‌మెంట్ విభాగం అధిపతి ప్రొఫెసర్ కె.శ్రీనివాస్ మాట్లాడుతూ సమాచార సాంకేతిక రంగం అందిస్తున్న టెక్నాలజీతో అద్యాపకులు ప్రతి నిమిషం తమ విద్యార్థులతో, తమ ఆలోచనలను పంచుకునే సహోధ్యాయులతో సంబంధం కలిగి ఉండవచ్చునన్నారు. 2017 సంవత్సరంలో కేంద్ర ప్రభుత్వం ప్రారంభించిన స్వయం ప్రాజెక్టు మంచి ఫలితాలును అందిస్తోందన్నారు.ఈ సందర్భంగా ఆయన తాను నిర్వహించిన వివిధ శిక్షణ కార్యక్రమాలలో పాల్గొనేవారితో వాట్సాఆప్ గ్రూప్‌లను ఏర్పాటు చేసి నిరంతరం వారి సందేహాలను ఏవిధంగా నివృత్తి చేస్తున్నది వివరించారు.

కార్యక్రమంలో గీతం సెంటర్ ఫర్ డిస్టెన్స్ లెర్నింగ్ డైరక్టర్ ప్రొఫెసర్ టి.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఏపిపీజీఇసెట్ కార్యాలయం ప్రారంభం

## మే 2 నుంచి పరీక్షలు .. వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి



ఆంధ్ర విశ్వకళాపరిషత్‌: ఇంజనీరింగ్, ఫార్మశీ పీజీ కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించే రాష్ట్ర స్థాయి అర్హత పరీక్ష ఏపీపీజీఇసెట్ 2020 కార్యాలయాన్ని ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి సోమవారం ఉదయం ప్రారంభించారు. ఏయూ ఇంజనీరింగ్ కళాశాల పరీక్షల భవనంలో కార్యాలయం ఏర్పాటు అయ్యింది. ఈ సందర్భంగా వీసీ ప్రసాద రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆంధ్రవిశ్వవిద్యాలయానికి అప్పగించిన బాధ్యతను సమర్ధవంతంగా నిర్వహిస్తామన్నారు. ఉన్నత విద్యామండలి నిర్ణయించిన విధంగా మే 2 నుంచి 4వతేదీ వరకు పరీక్షలను నిర్వహించడం జరుగుతుందన్నారు. 13 విభాగాలలో పరీక్షలను జరుపుతామన్నారు. ఏపీపీజీఇసెట్ కన్వీనర్‌గా నియమితులైన ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య పేరి శ్రీనివాస రావును అభినందించారు. పరీక్ష పటిష్టంగా, సమర్ధవంతంగా నిర్వహించాలని సూచించారు.

కన్వీనర్ ఆచార్య పేరి శ్రీనివాస రావు మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి బాధ్యతలను అప్పగించిన వీసీ ప్రసాద రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. అందరినీ సమన్వయం చేస్తూ పరీక్షను పటిష్టంగా నిర్వహిస్తామన్నారు. త్వరలో నోటిఫికేషన్ విడుదల చేస్తామన్నారు. దరఖాస్తుల స్వీకరణ తేదీలను వెల్లడిస్తామన్నారు. కార్యక్రమంలో పూర్వ కన్వీనర్ ఆచార్య పి.ఎస్ అవధాని, ఏపిఆర్‌సెట్ కన్వీనర్ ఆచార్య కె.శ్రీనివాస రావు, ఏయూ ప్రవేశాల సంచాలకులు ఆచార్య నాయుడు, భాస్కర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబు కోరుకున్నదే.. మేము అమలు చేస్తున్నాం’

## ప్రభుత్వ విప్ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి



అమరావతి: ఆంధ్రప్రదేశ్ శాసన మండలి రద్దు నిర్ణయాన్ని ప్రజాస్వామ్య పరిరక్షణలో భాగంగా తీసుకుంటున్న నిర్ణయంగా స్వాగతిస్తు న్నామని ప్రభుత్వ విప్ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి అన్నారు. 2004లో ప్రతిపక్ష నాయకుడు చంద్రబాబు నాయుడు మాట్లాడిన మాటలను ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఈరోజు అమలు చేస్తున్నారని పేర్కొన్నారు. శాసన మండలిని రద్దు చేస్తూ రాష్ట్ర కేబినెట్ సోమవారం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ నేపథ్యంలో చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద మాట్లాడుతూ.. ఆనాడు ఎన్టీఆర్‌కు వెన్నుపోటు పొడిచిన చంద్ర బాబు.. శాసనమండలిలో ప్రజాస్వామ్యానికి కూడా వెన్నుపోటు పొడిచారని విమర్శించారు. శాసన మండలి పునరుద్ధరణ సమయంలో.. మండలి పెట్టడాన్ని చంద్రబాబు దుర్మార్గం అన్నారని గుర్తు చేశారు.

ఈ సందర్భంగా 2004లో చంద్రబాబు శాసన సభలో మాట్లాడిన మాటల (“అధ్యక్షా, ఏదైతే ఈరోజు శాసనమండలి తేవడం పట్ల దీనిని వ్యతిరేకిస్తున్నాను. ఇప్పుడు కూడా టీడీపీ ప్రతి పక్షం ద్వారా ప్రజల ప్రయోజనాలకు ఎక్కువ ప్రాధా న్యత ఇస్తున్నాము. మంచిపనులు చేస్తే తప్పకుండా సహకరించేవా రము. అదే విధంగా ప్రజల పైన భారం పడే చర్యలు ప్రభుత్వం ప్రధాన నిర్ణయాలు తీసుకు న్నప్పుడు తప్పనిసరిగా వ్యతిరేకించాల్సిన అవసరం ఉంది.

# నిర్భయ దోషి పిటిషన్.. టాప్ ప్రియారిటీ ఇవ్వాలన్న సుప్రీం

న్యూఢిల్లీ: ఎవరైనా వ్యక్తి ఉరికంబానికి ఎక్కబోతున్నప్పుడు అతను పెట్టుకున్న పిటిషన్ కంటే అర్జెంట్‌గా విచారించాల్సిన అంశం ఏదీ ఉండదు. దానికి టాప్ ప్రియారిటీ ఇవ్వాలి’ అని భారత ప్రధాన న్యాయమూర్తి ఎస్ఏ బాబ్డే నేతృత్వంలోని సుప్రీంకోర్టు ధర్మాసనం సోమవారం వ్యాఖ్యానించింది. నిర్భయ కేసు దోషి ముకేష్ సింగ్ పెట్టుకున్న అభ్యర్థనపై అర్జెంట్ లిస్టింగ్ కోసం రిజిస్ట్రీని సంప్రదించాలని ఆయన తరపున న్యాయవాదిని సుప్రీంకోర్టు సోమవారం ఆదేశించింది. చివరి ప్రయత్నంగా ముకేష్ సింగ్ పెట్టుకున్న క్షమాభిక్ష పిటిషన్‌ను రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ ఈనెల 17న తోసిపుచ్చారు. దీంతో ముఖేష్‌కు విధించిన మరణశిక్షను జీవిత ఖైదుగా తగ్గించాలని కోరుతూ ఆయన తరపు లాయర్ వృందా గ్రోవెర్ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఈ సందర్భంగానే బెంచ్ తాజా వ్యాఖ్యలు చేసింది. ’మరణశిక్ష ఖరారైన వ్యక్తి కోర్టు ముందుకు వస్తే దానికంటే అర్జెంట్‌గా చేపట్టాల్సిన అంశం ఇంకేముంటుంది. దానికి మొదటి ప్రాధాన్యం ఇవ్వాలి’ అని సీజేఐ ఎస్ఏ బాబ్డే, జస్టిస్ ఆర్ గవాయ్, సూర్యకాంత్‌లతో కూడిన డివిజన్ బెంచ్ అభిప్రాయపడింది.

దోషులను ఫిబ్రవరి 1న ఉరితీయనున్నందున కేసు అర్జెంట్ లిస్టింగ్ కోసం రిజిస్ట్రీని గ్రోవెర్ కలుసుకోవాలని సూచించింది. ముకేష్, మరో దోషి వినయ్ కుమార్ శర్మ దాఖలు చేసిన క్యూరేటివ్ పిటిషన్‌ను జస్టిస్ ఎన్‌వీ రమణతో కూడిన ఐదుగురు సభ్యుల ధర్మాసనం ఈనెల 15న తోసిపుచ్చింది.

# ఎన్‌ఆర్‌సీకి బదులు చదువుకున్న నిరుద్యోగుల జాబితా..

న్యూఢిల్లీ: దేశంలోని ఇబ్బడిముబ్బడిగా పెరుగుతున్న నిరుద్యోగుల శాతంపై కాంగ్రెస్ పార్టీ కేంద్రంపై విమర్శల దాడి కొనసాగిస్తోంది. జాతీయ పౌరుల జాబితా(ఎన్‌సీ)కి బదులుగా చదువుకున్న నిరుద్యోగ భారతీయుల జాతీయ జాబితాను రూపొందించాలని కేంద్రాన్ని డిమాండ్ చేసింది. కాంగ్రెస్ సీనియర్ నేత దిగ్విజయ్ సింగ్ మీడియాతో మాట్లాడుతూ, ఎన్‌ఆర్‌సీ అనేది ’విభజన అజెండా’ అని, అందర్నీ ఏకీకృతం చేసే అజెండాగా ’నేషనల్ రిజిస్టర్ ఆఫ్ ఎడ్యుకేటెడ్ ఇండియన్ సిటిజెన్స్’ను కేంద్రం చేపట్టాలని సూచించారు.

‘మన ప్రధానికి నేను ఒక సముచిత సలహా ఇస్తున్నాను. ఎన్‌ఆర్‌సీకి బదులు జాతీయ స్థాయిలో నిరుద్యోగుల జాబితా రూపొందించాలి. ఇది విభజన అజెండా కానందునే ప్రధాని ఆ పని చేయడం లేదు. చదువుకున్న నిరుద్యోగుల జాబితా అనేది ఏకీకరణ అజెండా’ అని దిగ్విజయ్ అన్నారు.

కాగా, 1955 సిటిజన్ యాక్ట్ ప్రకారం ఎన్‌ఆర్‌సీ అనేది తప్పనిసరి. అక్రమ వలసదారులను గుర్తించి, నిజమైన భారతీయ పౌరులకు రక్షణ కల్పించేందుకు ఉద్దేశించినది. అసోంలో ఎన్‌ఆర్‌సీని ఇటీవల అమలు చేశారు. ఎన్‌ఆర్‌సీలో తుది జాబితాలో 19 లక్షలకు పైగా వ్యక్తుల పేర్లు తొలగించారు.

# వైకాపాలో భగ్గుమన్న అంతర్గత పోరు

- వర్గ పోరులో వైసీపీ నేతలు
- ఆధిపత్యం కోసం పంతాలకుపోతున్న నాయకులు
- అవంతి మందలించినా మారని వైనం
- విశాఖ యంపీ అండతో చక్రం తిప్పుతున్న కొందరు నేతలు
- పీఆర్పీకి చెందిన నేతలకే ప్రాధాన్యత ఇస్తున్నారు అంటూ అలక!
- అంటీఅట్టనట్టుగా ఉంటున్న నాయకులు
- ఇదే కొనసాగితే జివిఎంసి ఎన్నికల గెలుపు కష్టమే
- మధురవాడలో బలం పుంజుకుంటున్న టీడీపీ





మధురవాడ : విశాఖ జిల్లాలోనే తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకొని అన్ని రంగాల్లో దూసుకుపోతున్న మధురవాడ ప్రాంతం ఇప్పుడు రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. రాష్ట్ర కార్యనిర్వహణ రాజధాని ప్రకటనతో ప్రపంచ దేశాల దృష్టిని ఆకట్టుకొని, స్మార్ట్ సిటీగా పేరుగాంచిన విశాఖలో హార్ట్ లాగా ఉన్న మధురవాడ నిత్యం పత్రిక కథనలకు వేదికగా మారింది. రాష్ట్ర రాజకీయాలను తన వైపు తిప్పుకోవడంలో మధురవాడ ప్రాంతం ముందు ఉంటుందన్నది వాస్తవం. ఎందరో మహానుభావులను, మంత్రులను అందించిన ఈ ప్రాంతం ఇప్పుడు అవంతీ రాజ్యంగా మారింది, మచ్చలేని మనిషిగా ఎదురులేని నేతగా,నీతి నిజాయితీలకు మారుపేరుగా ముద్ర వేసుకున్న మంత్రి ముత్తం శెట్టి శ్రీనివాస్‌కు ఇప్పుడు ఈ ప్రాంత వైసీపీ నేతలు ఆయనకు గుదిబండగా మారారు. జిల్లా మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు ఓవైపు పాలనపై పట్టు సాగిస్తుంటే మరోవైపు నియోజకవర్గానికి సంబంధించిన మధురవాడకు చెందిన వైసీపీ నేతలు అందుకు సహకరించక పోవడంతో పాలనలో వెనకపడ్డారని రాజకీయ గుసగుసలు వినబడుతున్నాయి, మధురవాడలో అనేక పర్యాటక ప్రాంతాలున్నప్పటికీ వాటి అభివృద్ధి దిశగా స్థానిక నాయకులూ సలహాలు సూచనలు ఇవ్వక పోవడంతో అభివృద్ధిలో వెనుక పడ్డారనే వాదన బలంగా వినిపి స్తుంది, మధురవాడ ప్రాంతంలో నాలుగైదు వార్డుల్లో అనేక మంది వైసీపీ నేతలు ఉన్నప్పటికీ వారి మధ్య సఖ్యత లేకపోవడంతో ఆధిపత్య పోరుకు తెర లేపారు. తమకు పోటీ ఎవరూ లేరని తమకు సాటి ఎవరూ రారు అని ఒక వర్గం అంటే మా వెంట ఎంపీ ఉన్నారని ఎలాంటి కార్యక్రమాలు అయినా సునాయాసంగా చేయగలవని మరో వర్గం ప్రగల్భాలు పలుకుతుంది భీమిలి శాసనసభ్యత్వానికి ఎన్నికైన అవంతి మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన నాటి నుంచి ఈ ఆధిపత్య పోరు కొనసాగుతూనే ఉంది.

2019 ఎన్నికల్లో అవంతిపై అభిమానంతో వైసిపి గెలవాలని అభిలాషతో ఇతర పార్టీలకు చెందిన సీనియర్ నేతలు ద్వితీయ శ్రేణి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పార్టీలో చేరారు. గెలుపు తర్వాత అవంతి పీఆర్పీకి చెందిన నాయకులకే ప్రాధాన్యత ఇస్తున్నారని ముందు నుంచి పార్టీకి సేవలందించిన తమను ఆదరించడం లేదని కొంతమంది నాయకులు గుర్రుగా ఉన్నారు. మరో వైపు ఎంపీ సహాయంతో వైకాపా నేతలు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించి ఆధిపత్యం కొనసాగే ప్రయత్నం చేస్తున్నారు. ఇదే కొనసాగితే రానున్న జీవీఎంసీ ఎన్నికల్లో మాత్రం ఈ పార్టీకి చుక్కెదురు కానున్నది రాజకీయ విశ్లేషకుల అంచనా. పాలనలో పార్టీ కార్యక్రమాల్లో నాయకులు తమ వంతు సహకారం అందించకుండా ఎవరికి వారే యమునా తీరే అన్నచందంగా తయారయింది. పార్టీకి సంబంధం లేకుండా వార్డు అధ్యక్షులు ఆదేశాలను బేఖాతరు చేస్తూ కార్యక్రమాలు నిర్వహిస్తూ ఆధిపత్య పోరు కొనసాగిస్తున్నారు. నాలుగో వార్డు నాయకులు మరో అడుగు ముందుకేసి వర్గాలుగా విడిపోయి రానున్న జీవీఎంసీ ఎన్నికల నేపథ్యంలో తమకున్న అండదండలతో ప్రజల సమస్యలు గానీ పార్టీ అవసరాలను గాని పట్టించుకోకుండా మంత్రి పేరుతో చక్రం తిప్పుతూ ప్రైవేటు వ్యవహారాలు చక్కబెట్టడంలో తలమునకలై ఉంటే మరోవైపు ఎంపీ అండదండలతో ఇంకో వర్గం హల్ చల్ చేస్తుంది. ఇలానేఉంటే మధురవాడ ప్రాంతంలో వైసీపీ క్యాడర్ పూర్తిగా బలహీన పడిపోతుందని ఆ పార్టీ నాయకులే బహిరంగంగా చర్చించుకుంటున్నారు. గ్రామ వాలంటీర్లు తో సమానంగా ప్రభుత్వం అందిస్తున్న పథకాలను ప్రజలకు చేరవేసే విధంగా కృషి చేయాల్సిన నేతలు తమ సొంత ప్రయోజనాల కోసం పార్టీ పేరును వాడుకుంటున్నారని ఆరోపణలు గుప్పిస్తున్నారు. క్యాడరు, ప్రజలు పార్టీకి దూరం అవుతున్న కారణంగా మంత్రి దిశానిర్దేశం చేసినప్పటికీ నేతలు ఏమాత్రం తమ పంథా మార్చుకోకపోగా తమ ఉనికిని కాపాడుకోవడానికి ఆధిపత్యం నిలుపుకోవడానికి ప్రయత్నాలు ముమ్మరం చేస్తున్నారు. జీవీఎంసీ ఎన్నికల్లో వైసీపీని దెబ్బకొట్టాలని ప్రతిపక్ష పార్టీ నేతలు వ్యూహాలు రచిస్తున్నారు, ఇదే కొనసాగితే రానున్న జివిఎంసి ఎన్నికల్లో మధురవాడ ప్రాంతమే కాకుండా ఈ ప్రభావం జిల్లా వ్యాప్తంగా పడే అవకాశం ఉందని ఇప్పటికైనా మంత్రి వీరందరిని క్రమశిక్షణలో పెట్టకపోతే భారీ మూల్యం చెల్లించక తప్పదని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

### జీవీఎంసీ ఎన్నికలకు ఇక్కడ టీడీపీకే బలం...

మధురవాడ నాలుగు, ఐదు వార్డుల్లో ప్రజల ముందుకు వెళ్లే నాయకులు కరువయ్యారు. ఇక్కడ ఉన్న వైకాపా నేతలు ప్రస్తుతం ఎదో ఒక వివాదాస్పదానికి దారితిస్తూనే ఉన్నాయి.అయితే ఇదే అవకాశంగా భావించిన స్థానిక తెలుగుదేశం పార్టీకి చెందిన ఇక్కడ నాయకులు స్థానిక జీవీఎంసీ ఎన్నికలకు వెళ్ళడానికి ముందస్తుగా పావులు కదుపుతున్నారు.

దీనితో జిల్లా మంత్రి నియోజకవర్గంలో వైకాపాకు ఎదురుదెబ్బ తగిలే విధంగా కనిపిస్తుంది. ఐదో వార్డుకు చెందిన స్థానిక వైకాపా నేత పై ఇప్పటికే అనేక అవినీతి ఆరోపణలు బహిరంగంగానే వచ్చాయి. దీనితో వార్డుల్లో పూర్తిగా వైకాపా బలం కోల్పోయిందని స్థానికంగా అంటున్నారు. గత ప్రభుత్వంలో ఈ మధురవాడ ప్రాంతంలో అనేక భూకబ్జాలు అధికంగా జరిగాయి. ఇప్పుడు వైకాపా ప్రభుత్వంలో భూకబ్జాలు ఆగడం లేదని, అలాగే స్వయంగా వైకాపాకు చెందిన నేతలే చేయడం పై ప్రస్తుతం ఇది చర్చనీయంగా మారింది.

VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS PVT. LTD.,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ⋆ Phone : 2564353, Fax : 0891-2569004 ⋆ e-mail: vijayabhanudaily@gmail.com